



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 06-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 196 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# చదువులతోనే ఉన్నత స్థాయి

## కళ్యాణమస్తు, షాదీ తోఫా నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి, (విజయభాను న్యూస్) : పేద కుటుంబాల్లో చెల్లెమ్మల వివాహాలకు అండగా నిలిచే వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ బటన్ నొక్కి ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ మేరకు జనవరి-మార్చి త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న 12,132 మంది లబ్ధిదారులకు రూ.87.32 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి గత ఆరు నెలల్లోనే ఈ పథకాల కింద 16,668 మంది లబ్ధిదారులకు మేలు జరిగింది. వీరి ఖాతాల్లో ప్రభుత్వం ఏకంగా రూ.125.50 కోట్లు జమ చేసింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. కళ్యాణమస్తు అర్హతకు పదో తరగతి చదివి ఉండాలని నిబంధన తీసుకొచ్చాం. ఈ క్రమంలో కనీసం పదో తరగతి అయిన పేద పిల్లలు చదువుకుంటారు. టెన్త్ కచ్చితంగా చదివి ఉంటేనే కళ్యాణమస్తు, షాదీ తోఫా సాయం అందుతుంది. ఇలా, టెన్త్ చదివించాలనే తపన ప్రతీ కుటుంబంలో మొదలవుతుంది. ఈ పథకాలకు అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు కనీస వయసు నిర్ధారించాం.

18 ఏళ్ల నిబంధన వల్ల చదువులు ముందుకు సాగుతాయి. కనీసం డిగ్రీ వరకు చదివే వెసులుబాటు ఉంటుంది. చదువులతోనే ప్రతీ పేద కుటుంబం ఉన్నత స్థాయిలోకి వస్తుంది. విద్యాదీవెన, వసతి దీవెన ఉండటం తరువాయి 2లో..

# నేడు ఏపీలో పదో తరగతి ఫలితాలు..

అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న పదో తరగతి ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 6న (శనివారం) ఉదయం 11గంటలకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో 'పది' ఫలితాలు విడుదల చేయనున్నారు. ఉపాధ్యాయ సంఘాల నేతలతో శుక్రవారం జరిగిన చర్చల సందర్భంగా మంత్రి బొత్స స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి సైతం అధికారిక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను www.eenadu.net, https://www.results.bse.ap.gov.in వెబ్‌సైట్‌లలో చెక్ చేసుకోవచ్చు.

రాష్ట్రవ్యాప్తంగా 3,349 కేంద్రాల్లో నిర్వహించిన పదో తరగతి పరీక్షలను 6.5లక్షల మందికి పైగా విద్యార్థులు రాసినట్టు దేవానందరెడ్డి ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగ్గా.. 19 నుంచి 26వరకు స్పాట్ వాల్యుయేషన్ చేపట్టారు.

## ఉగ్రమూకల ఆర్థిక మూలాలు

# తుంచేయాల్సిందే..

## పాక్ మంత్రి ఎదుటే కుండబద్దలు కొట్టిన భారత్



పనాజీ: దాయాది దేశం పాకిస్థాన్ సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రముప్పు ఇప్పటికీ కొనసాగుతోందని, దానికి ఏ రకమైన సమర్థింపు ఉండకూడదని స్పష్టంగా చేశారు. గోవా వేదికగా భారత్ నేతృత్వంలో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాదం ప్రజా ప్రయోజనాలకు హానికరం. ఉగ్రమూకలకు అందుతున్న ఆర్థిక సహకారాన్ని మరో ఆలోచన లేకుండా వెంటనే అడ్డుకోవాలి. ఒకవైపు ప్రపంచం కొవిడ్ ప్రభావాలను ఎదుర్కొంటుండగా.. ఉగ్రవాద ముప్పు నిరాటంకంగా కొనసాగుతోంది. దీనికి ఎలాంటి సమర్థింపు ఉండకూడదని మేం బలంగా విశ్వసిస్తున్నాం. సీమాంతర ఉగ్రవాదం సహా ఉగ్ర సమస్య ఏ తరువాయి 2లో..

## పది రోజుల్లో టీచర్ల బదిలీల

# ప్రక్రియ ప్రారంభం

### మంత్రి బొత్స సత్యనారాయణ



విజయవాడ: రాష్ట్రంలో పది రోజుల్లో ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ ప్రారంభిస్తామని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో శుక్రవారం మంత్రి సమావేశం అయ్యారు. కొత్త విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వ ఆలోచనను ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ప్రభుత్వ ప్రతిపాదనలు ఉపాధ్యాయ సంఘాలు ఆమోదించాయని బొత్స తరువాయి 4లో..

# లొంగిపోయిన ఏ1 ఎర్ర గంగిరెడ్డి



హైదరాబాద్, (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి సీబీఐ కోర్టులో లొంగిపోయారు. జూన్ 2వ తేదీ వరకు న్యాయస్థానం ఆయనకు రిమాండ్ విధించింది. దీంతో ఎర్ర గంగిరెడ్డిని కాసేపట్లో చంచల్‌గూడ జైలుకు సీబీఐ అధికారులు తరలించనున్నారు. హత్య కేసులో ఏ1గా ఉన్న ఎర్రగంగిరెడ్డి బెయిల్‌పై బయట ఉండటం వల్ల కేసు దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని.. సహకరించేందుకు ప్రజలెవరూ ముందుకు రావడం తరువాయి 2లో..

# ఉగ్రఘాతుకం..

## పేలుడులో ఐదుగురు జవాన్లు మృతి

రాజౌరీ: జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు ఘాతుకానికి తెగబడ్డారు. వారు జరిపిన బాంబు పేలుడులో ఐదుగురు సైనికులు మృతి చెందారు. మరో జవాను చికిత్స పొందుతున్నాడు. రాజౌరీ జిల్లాలోని కాండి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఆర్మీ ట్రక్కు పేలి ఐదుగురు సైనికులు మృతి చెందిన సంగతి తెలిసిందే. జవాన్లతో వెళ్తున్న ట్రక్కుపై ఉగ్రవాదులు గ్రనేడ్ దాడి చేయడంతో ఐదుగురు జవాన్లు సజీవ దహనమయ్యారు. భారీ వర్షాలు, విజిబులిటీ సరిగా తరువాయి 2లో..

# తుఫాన్‌గా మారిన అల్పపీడనం..

## తీరం అల్లకల్లోలం.. భారీ వర్ష సూచన

బరంపురం (ఒడిశా): ఉత్తర బంగాళాఖాతం అండమాన్ దీవిలో ఏర్పడిన అల్పపీడనం పెను తుఫానుగా మారనుంది. దీని ప్రభావంతో ఈనెల 6 నుంచి 9వరకు దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురువనున్నట్లు భారత వాతావరణ అధ్యయన కేంద్రం అధికారులు తెలిపారు. తాజా సమాచారం అందే సమయానికి గోపాల్‌పూర్ తీరానికి 700కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమై ఉంది. మూడు రోజుల క్రితం బంగాళాఖతంలో ఏర్పడిన అల్పపీడనం సైక్లోన్‌గా మారినట్లు వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీని ప్రభావంతో తుఫాను తీరందాటే సమయంలో భారీ వర్షంతో పాటు గంటకు సుమారు 80నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. అలాగే తరువాయి 4లో..




# ప్రజలకు మరింత చేరువలో రెవెన్యూ సేవలు

## ప్రజలకు అధిక సేవలందేది రెవెన్యూ శాఖ ద్వారానే : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున వెల్లడి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రజలకు అధిక సేవలందించేది రెవెన్యూ శాఖని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున వెల్లడించారు. సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణ చేసిన పనులను ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కష్టపడి పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రజలకు అత్యధికంగా సేవలందించేది రెవిన్యూ శాఖేనన్నారు. విశాఖపట్నం ఆర్డీవో కార్యాలయంనకు స్థలం గుర్తించాలని ఆర్డీవోకు తెలిపారు. నాలుగు హాసటల్స్ ను రెండు కోట్ల రూపాయలతో ఆధునీకరణ చేసినట్లు చెప్పారు. ఒక హాస్టల్ భీమిలిలో ఉండగా దీనిని దివీస్ ఫార్మాష్యూటికల్ ఆధునీకరణ చేయడమైనదని, గాజువాకలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి భవనాలను (2) కోరమాండల్ ఫెర్టిలైజర్ ఆధునీకరణ చేసినట్లు వివరించారు. పరదేశిపాలెంలో ఒక వసతీ భవనం ఉన్నట్లు చెప్పారు. ఈ హాస్టళ్లలో 300 మంది వరకు విద్యార్థులు ఉంటున్నట్లు పేర్కొన్నారు. అన్ని హంగులతో సుమారు 8 కోట్ల రూపాయలతో కెజిహెచ్ లో కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరణ చేసినట్లు వెల్లడించారు. అటెండెంట్లు వేచి ఉండే గదులను ఆధునీకరించినట్లు పేర్కొన్నారు. కొత్తగా నిర్మించబోయే ములగాడ, గోపాలపట్నం, మహారాణిపేట తహసీల్దార్ కార్యాలయాలు ఆర్చి, భవనం ముఖ చిత్రం, డిజైన్ చేయాలన్నారు. కార్యాలయంనకు ఆటంకం లేకుండా స్థలం ఉంటే వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తే రెవెన్యూ సమకూరుతుందని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్, విఆర్ఓ, వార్డు రెవెన్యూ సచివాలయం, రికార్డు రూం, స్టాఫ్ రూం, మండల సర్వేయర్లు, మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, తదితర వాటిని తరువాయి 2లో..

## పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిమల్లాడిని కలిసిన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయిల్



విజయ భాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం నియోజవర్గానికి సంబంధించి ఇటీవల నూతనంగా నియమితులైన మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ద్విజ్ గోయిల్ మల్లాడి శుక్రవారం యానం నియోజకవర్గం చేరుకోవడంతో మల్లాడి నివాసం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో ఘనంగా సత్కరించిన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయిల్, యానం అభివృద్ధికి సంబంధించి పలు అంశాలు చర్చించిన అనంతరం మల్లాడి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి కండవల్లి రామకృష్ణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఉపాధి హామీని పీక నులుముతున్న మోడీ

### - నోరెత్తని సీఎం జగన్ - వ్యవసాయ కార్మిక సంఘం




కాకినాడ, (విజయభాను న్యూస్) : దేశంలో కోట్లాదిమంది కూలీలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం బడ్జెట్లో 30 వేల కోట్లు తగ్గించిందని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దడాల సుబ్బారావు విమర్శించారు. ఈ పథకం వల్ల కూలీలకే కాకుండా రాష్ట్రానికి కూడా మేలు జరుగుతుందని ఉపాధి హామీ డబ్బులతోనే రాష్ట్రంలో సిమెంట్ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు వంటివి నిర్మిస్తున్నారని, ముఖ్యంగా పేదలు నిర్మించుకుంటున్న గృహ నిర్మాణంలో కూడా ఉపాధి డబ్బులు కేటాయిస్తున్నారని ఇలాంటి గొప్ప పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నోరు మెదపక పోవడం చాలా అన్యాయమని విమర్శించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కమిటీ సమావేశం కాకినాడ సుందరయ్య భవన్లో సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సమావేశంలో ఈ మధ్యకాలంలో మరణించిన సంఘం జాతీయ నాయకులు కామ్రేడ్ సునీత్ చోప్రా, సంఘం మాజీ తూర్పు గోదావరి జిల్లా నాయకులు కామ్రేడ్ పచ్చిమాల వసంతకుమార్ లకు నివాలులు అర్పించారు.

ఈ సమావేశంలో కార్యకలాపాల నివేదికను సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్ ప్రవేశపెట్టగా జిల్లా నాయకులు కూరాకుల సింహాచలం, సి హెచ్ వెంకట లక్ష్మీ, డి అదృష్ట దీపుడు, ఆ భూలోకం, సి హెచ్ కృష్ణ, లాజర్, పొట్లకాయల కృష్ణ, తణుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తీసుకోవడం లో మిల్లర్లు ఆలస్యం చేయడాన్ని నిరోదించాలి

### ప్రైవేట్ వ్యాపారుల ఉచ్చులో రైతులను వదిలేయవద్దు

### రైతు, కౌలు రైతు సంఘము డిమాండ్



కాకినాడ, (విజయభాను న్యూస్) : అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతుల దాన్యాన్ని మిల్లర్లు త్వరగా తీసుకోకుండా ఆలస్యం చేయడం వలన రైతులు వత్తిడికి గురయి తక్కువ ధరకు మధ్య వర్థుల ద్వారా ధాన్యం అమ్మకాలు చేస్తున్నారని, వారిని తక్కువకే అమ్ముకునేలా,మిల్లర్లు దిగుమతి చేసుకొని విషయాలు అడ్డం పెట్టుకుంటున్నారని ఇది ప్రతి మండలం లోను జరుగుతుందని దీనిని అరికట్టాలని రైతు, కౌలు రైతు సంఘాలు జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరావు, ఎం. రాజశేఖర్ జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. ఈరోజు వర్షాలవల్ల పంట నష్ట పోయిన గ్రామాలు, ధాన్యం రాసులు, పొలాల్లో వున్న పనలను అచ్చంపేట, గొంచాల, వేమవరం, ఉండూరు పరిశీలించి రైతులు సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఉండూరు లోని రైతు భరోసా కేంద్రం లో వున్న సామర్లకోటమండలం స్పెషల్ ఆఫీసర్ ను కలిసి రైతు సమస్యలు వివరించడం జరిగింది. %ూవశీ, ఋఋ% లను కలిసి %తీఎ\% ల్లో అందుబాటులో సర్వీస్ గురించి చర్చించి, రైతులను కల్లాల్లో కలిసి వారికి అవగాహన కల్పించాల్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వే బిల్లులు కూడా త్వరగా ఇవ్వడం లేదని, దీనితో, అన్ లోడ్ అవడంలేకపోతే తక్కువ ధరకే తమకు అమ్మేయమని చెపుతున్నారని వాపోయారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను రైతు నాయకుల సమక్షంలో అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మల్లిపూడి నర్సింహారావు,కర్నీడి సత్యనారాయణ,రాంబాబు,వెంకటేశ్వరావు, రాజా, అబ్బీరెడ్డి అన్నవరం దేగల శ్రీను, పులిపాటి చిన్న, పల్లి చక్రయ్య పెర్నీది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వేట నిషేధం డబ్బులు జమ

యానం, (విజయభాను న్యూస్) : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం సంబంధించి మత్స్యకారులు వేట నిషేధం 61 రోజులకు అర్హులైన 4734 మంది మత్స్యకారు అకౌంట్లో నగదు జమ చేయబడుతుందని యానం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి తెలిపారు అలాగేఆధార్ లోపాలతో 268 మందికి వేట నిషేధం సొమ్ములుజమ కాలేదని మత్స్యకార అధికారులు తెలిపారు.

## శుక్రవారం టౌన్ ప్లానింగ్ "స్పందన"కు 8 ఫిర్యాదులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జివిఎంసి పరిధిలో ఉన్న 8 జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో అదికంగా వస్తున్న పిర్యాదులు నేపద్యంలో జివియంసి కమీషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "స్పందన" కార్యక్రమాన్ని జివిఎంసి నిర్వహించచడమైనది. ఈ "స్పందన" లో పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డిసిపిలు, ఎసిపిలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, డబ్ల్యూపిఆర్ఎస్ సిబ్బంది పాల్గొని వినతులను స్వీకరించగా జోన్ 4 - 02, జోన్ 5 - 03, జోన్6 - 01, జోన్ 8- 02, మొత్తం -08 పిర్యాదులు అందినట్లు కమీషనర్ ఒక ప్రకటన లో తెలియజేసారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధి లో ఉన్నటువంటి 8 జోన్లలో ఎటువంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియ జేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ 1800 4250 0009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఫోన్ నెంబర్ : 81878 97569" కు వారి యొక్క మొబైల్ నుండి తమ ఫిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డు నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్స్ యాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపట్టబడునని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడమైనది.

## రోడ్లపై, కాలనీలల్లో వ్యర్ధాలను శుభ్రపరచండి

### - జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : - విశాఖ నగర వీధులలో, కాలనీలలో, రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా నిత్యం శుభ్రపరచాలని, ప్రతి ఇంటి నుండి నిత్యం విభజించిన వ్యర్థాలను సేకరించి క్లాప్ వాహనాల ద్వారా తరలించే ప్రక్రియ జరపాలని జివిఎంసి కమీషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-5లో గల వార్డు నెం. 54, జిల్లా పరిశ్రమల కేంద్రం పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ పర్యటనలో కమీషనర్ ముందుగా జిల్లా పరిశ్రమల కేంద్రం పరిసరాలలో, రోడ్ల విభాగినిలలో పడవేసి వున్న వ్యర్థాలను గమనించి ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ త్రిమూర్తులను ఆరా తీశారు. జిల్లా పరిశ్రమ కేంద్రం లోపల వున్న పరిసర ప్రాంతాలలో రోడ్ల పరిశుభ్రత, శానిటేషన్ పనులను జిల్లా పరిశ్రమ కేంద్రం కార్యాలయం వారే నిర్వహిస్తున్నారని కమీషనర్ కు శానిటరీ ఇన్స్పెక్టర్ తెలియజేయగా, ఈ రోజు సాయంత్రానికి పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్ర పరచాలని, ఇకపై జిల్లా పరిశ్రమ కేంద్రమే అచ్చట పరిశుభ్రత పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్ కు కమీషనర్ ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ యూనిఫారం లేకుండా విధులు నిర్వహిస్తునందుకు కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. యూనిఫారం లేకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లు వార్డులలో విధులు నిర్వహిస్తే ఇకపై సహించేది లేదన్నారు. అనంతరం పరిసరాలలో వున్న పార్క్ మూసివేసి ఉన్నందున, అక్కడ వున్న వాకర్స్ ను పార్క్ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సమీపంలో నిర్వహిస్తున్న టిఫిన్ బండి వద్ద వ్యర్థాలను గమనించి, బహిరంగంగా వ్యర్థాలను పడవేయరాదంటూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు.

ఈ పర్యటనలో ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటరీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## చదువులతోనే ఉన్నత స్థాయి

వల్ల కనీసం డిగ్రీ వరకు చదువుతారు. డిగ్రీ వరకు పిల్లల చదవుల భారం ప్రభుత్వమే భరిస్తుంది. అమ్మఒడి మరో ప్రోత్సాహకరంగా ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్తో లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మా కుటుంబాల్లో వెలుగులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఎలాగూ మనం అమ్మ ఒడి ఇస్తున్నాం. ఇంటర్మీడియట్ అయ్యాక.. ఫీజు రియింబర్స్మెంట్ వర్తింపచేస్తున్నాం. జగనన్న వసతి దీవెనకూడా డిగ్రీ విద్యార్థులకు ఇస్తున్నాం. ప్రతి పిల్లాడు కూడా కనీసం డిగ్రీ వరకూ చదివే కార్యక్రమానికి అడుగులు పడతాయి

జగనన్న అమ్మఒడిఒక ప్రోత్సాహకంగా నిలిస్తే, రెండో ప్రోత్సాహకంగా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ఉంటుంది. ఇక మూడో ప్రోత్సాహకంగా కళ్యాణమస్తు, షాదీ తోఫా నిలుస్తుంది. ఇవాళ లబ్ధిదారులైన వారిలో దాదాపు 6వేల జంటలు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన అందుకుంటున్నాయి, ఇంతకుముందు ప్రభుత్వం ఎన్నికలకోసం చేశామంటే.. చేశాం అన్నట్టుగా చేసింది. 17709 మంది జంటలకు డబ్బులు ఎగరగొట్టింది దాదాపు రూ.70 కోట్లు ఎగరగొట్టింది. ఇచ్చేది తక్కువే అయినా.. డబ్బులు ఎగరగొట్టారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీసీ సోదరులకు మంచి జరగాలని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాం. ఎస్సీలకు గతంలో 40 వేలు ఇస్తామని చెప్పి.. ఇవ్వలేదు. మనం ఎస్సీలకు లక్ష రూపాయలు అందిస్తున్నాం. ఎస్టీలకు గతంలో రూ. 50వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఈ డబ్బుకూడా ఇవ్వలేదు. మనం వీరికి రూ.లక్ష రూపాయలకు పెంచాం

బీసీలకు గతంలో రూ.35వేలు రూపాయలు ఇస్తామని చెప్పి ఎగ్గొట్టారు. మనం వీరికి రూ.50వేలకు పెంచాం. అలాగే విభిన్న ప్రతిభావంతులకైతే లక్షన్నర వరకూ పెంచాం. ఇలా ప్రతి కేటగిరీలో కూడా ఇచ్చే డబ్బును పెంచాం

## ఉగ్రమూకల ఆర్థిక మూలాలు తుంచేయాల్సిందే..

రూపంలోనే ఉన్నా కట్టడి చేయాల్సిందే. ఎస్సీఓ ఆదేశాలలో ఉగ్రవాదంపై పోరాటం కూడా ఒకటి. అలాగే సభ్య దేశాల మధ్య శాంతి, సుస్థిరత్వానికి భారత్ అత్యంత ప్రాముఖ్యత ఇస్తుంది. కొవిడ్, భౌగోళిక-రాజకీయ ఘర్షణలతో ఈ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. దాని వల్ల సరఫరా గొలుసులకు అంతరాయం ఏర్పడుతోంది' అని వెల్లడించారు. అలాగే ఎస్సీఓ పరిశీలక దేశమైన అఫ్గానిస్థాన్లో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావించారు. ఆ దేశానికి మానవతా సాయాన్ని అందించడం, అందరిని కలుపుకొని పోయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, మహిళలు, చిన్నారుల హక్కుల్ని కాపాడటం వంటి అంశాలు తమ తక్షణ ప్రాధాన్యాలని వెల్లడించారు. అంతేగాకుండా మొదటిసారి ఎస్సీఓ దేశాలకు అధ్యక్షత వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

మరోవైపు.. రష్యా, చైనా విదేశాంగ మంత్రులు సెర్గే లవ్రోవ్, చిన్ గ్యాంగ్లతో మన విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ వేర్వేరుగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సదస్సులో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ కూడా పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో భారత్తో ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు ఉండబోవని ముందే ప్రకటించిన పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టోకు.. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మర్యాదపూర్వకంగా షేక్హ్యాండ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## లొంగిపోయిన ఏ1 ఎర్ర గంగిరెడ్డి

లేదని సీబీఐ గతంలో ఆరోపించింది. ఆ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరింది. దీంతో ఆయన బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మే 5లోపు సీబీఐకి లొంగిపోవాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఎర్ర గంగిరెడ్డి సీబీఐ ఎదుట లొంగిపోయారు.

## ప్రజలకు మరింత చేరువలో రెవెన్యూ సేవలు

ఆధునీకరణకు 5 లక్షల రూపాయలు చాలవని, సుమారు పది లక్షలు అయ్యే అవకాశం ఉందన్నారు. సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణ చేసిన తహసీల్దార్ పి. శ్యాం ప్రసాద్ ను అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని అందరు తహసీల్దార్లు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్ననాడే సిబ్బంది విధులుపై మరింత దృష్టి సారిస్తారన్నారు. కార్యాలయాలు ఆధునీకరణకు యువత ఉన్నదని, అందుకు మంచి డిజైనలతో ఆధునీకర చేసుకోవచ్చన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మండల కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం వలన సమస్యలతో వచ్చే ప్రజలకు సహకారం అందించడం వలన ప్రజలకు మరింత చేరువ కావచ్చన్నారు. రీ సర్వే, స్పందన పై దృష్టి సారించాలన్నారు. స్పందనకు వచ్చే అర్జీ దారులు పెట్టుకున్న సమస్యలపై అర్జీ దారులకు అర్థవంతంగా, సంతృప్తికరంగా వివరించాలన్నారు. ఈ విధంగా చేసిన నాడే రెవిన్యూ పై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని చెప్పారు. రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని ఆయన కోరారు. సిబ్బందికి ఆరోగ్య తనిఖీలు ఉంటాయన్నారు. అంతా ఒక కుటుంబంగా ఉండాలని తెలిపారు. 4 హాస్టళ్లల్స్ ను కూడా ఆధునీకరించినట్లు వివరించారు. అందులో పేద ప్రజలు సంతోషంగా ఉంటూ చదువుకుంటున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్, జి-20 వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వివిధ సేవలు అందించినందుకు ఈ నెల 8వ తేదిన జరుగబోయే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అవార్డు అందుకోబోతున్నట్లు వివరించారు. భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్ననాడే విధులపై మరింత దృష్టి సారించవచ్చన్నారు. విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ పనిచేసే చోట మంచి ఆహ్లాదకరంగా ఉన్ననాడే ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ఆశించిన ప్రగతికి దోహదపడుతుందన్నారు. రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు త్రినాథ్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో జిల్లాలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాలు ఆధునీకరణ చేసుకునేందుకు సంబంధిత తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భీమిలి, మహారాణిపేట, ములగాడ, గాజువాక, గోపాలపట్నం, పెందుర్తి, పెదగంట్యాడ, ఆనందపురం, పద్మనాభం, విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలు ఆధునీకరణకు ఐదేసి లక్షల రూపాయలు చొప్పున తహసీల్దార్లకు కలెక్టర్ అందజేశారు. భీమిలి ఆర్డీఓ కార్యాలయానికి 25 లక్షల రూపాయలు ఆర్డీఓ భాస్కర్ రెడ్డికి చెక్కులను అందజేశారు. అనంతరం విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ పి. శ్యాం ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

కార్యాలయాన్ని బాగా ఆధునీకరణ చేసినందుకు తహసీల్దార్ శ్యాం ప్రసాద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప కలెక్టర్లు ఎస్. డి. అనిత, రామలక్ష్మి, సత్య పద్మ, డి. ప్రమీలగాంధి, కలెక్టరేట్ ఏవో కె. ఈశ్వరరావు, తహసీల్దార్లు కె. వేణుగోపాల్, ఆనందరావు, వీరభద్రరావు, పాల్ కిరణ్, కె. జయ, ఆనంద్ కుమార్, రమాదేవి, ఉప తహసీల్దార్లు ఎం. చేతన్ కుమార్, చైతన్య, రాజేష్, రవి కృష్ణ, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రఘాతుకం..

లేకపోవడం వంటి పరిస్థితులను అనుకూలంగా మలచుకొని సైనికులు వెళ్తున్న ట్రక్కును లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు ఈ దుశ్చర్యకు దిగారు. ఆ ఘటనకు పాల్పడిన ముష్కరులు కాండి ఫారెస్ట్లోని ఓ గుహలో ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి ఆర్మీకి సమాచారం అందింది. దాంతో గురువారం నుంచి బలగాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఉగ్రవాదుల జాడ గుర్తించడంతో.. ఇరువైపులా ఎన్కౌంటర్ మొదలైంది. అక్కడి నుంచి తప్పించుకునేందుకు ఉగ్రవాదులు పేలుడు పదార్థాన్ని ఉపయోగించారు. ఆ ఘటనలో ఇద్దరు ఆర్మీ అధికారులు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఉధంపుర్లోని కమాండ్ ఆసుపత్రికి తలించారు. చికిత్స పొందుతూ మరో ముగ్గురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఉగ్రవాదులు ఆ ప్రాంతంలోనే దాక్కొని ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాజౌరీ జిల్లాలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

# ఇకపై మార్పు మొదలవుతుంది

**- డివిఎంసి సభ్యులకు జిల్లా అధికారులు హామీ**

**- మర్యాదపూర్వకంగా జేసీ, ఎస్పీ లను గౌరవించిన డివిఎంసి సభ్యులు**






అనకాపల్లి, విజయభాను న్యూస్ : పౌర హక్కుల దినోత్సవం కు ప్రాధాన్యత కల్పించడంలో చొరవ చూపాలని నూతన జేసీ, ఎస్పీ ని కలిసిన డివిఎంసి సభ్యులు. అనకాపల్లి జిల్లా కొత్త జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి ఐఏఎస్ ని కలిసి శభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతినెలా ఎస్సీ ఎస్టీ వాడల్లో ఏర్పాటు చేసే పౌర హక్కుల దినోత్స వం ఆయా కాలనీల మధ్యలో ఏర్పాటు చేసే విధంగా అది . కారులకు సూచిం చాలని కోరారు. ఆ సమయంలో అధికారులు దళిత వాడలోని పర్యటించాలని, ముందస్తు సమాచారం ఇచ్చి వారి సమస్యలు అక్కడ పరిష్కరించే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. అనంతరం ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి స్టేషన్ హౌస్ ఆఫీసరు సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు. సాను కూలంగా ఇరువురు అధికారులు స్పందించి... ఇకపై మార్పు మొదలవుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు మార్తి అప్పలరాజు (నర్సీపట్నం), రేబాక మధుబాబు (అనకాపల్లి), గంగాధర మరియమ్మ (దేవరాపల్లి), మరువాడ ఈశ్వర్ రావు (చీడికాడ) పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యలను రూపుమాపే లక్ష్యంగా పనిచేస్తాము

**- సైకాలజిస్ట్ డాక్టర్ విజయభాస్కర్**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విద్యార్థుల ఆత్మహత్యలను రూపుమాపే లక్ష్యంగా పనిచేస్తామని సైకాలజిస్ట్ డాక్టర్ విజయ భాస్కర్ తెలిపారు. వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్ష ఫలితాలు వెలువడిన వెంటనే కొందరు విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడడం తమను తీవ్రంగా కలిచి వేస్తుం దన్నారు. చిన్న కారణాలకే యువత ఆత్మహత్యలకు పాల్పడడం తగ దన్నారు. దీనిని ఒక సామాజిక రుగ్మతగా భావించి, సామాజిక బాధ్యతతో మానసిక మరియు మనో విజ్ఞాన వైద్య నిపుణులతో కలిసి యువతను చైతన్యవంతం చేస్తామన్నారు.

# పెరటి కోళ్లు పంపిణీ



రాజాం (విజయభాను న్యూస్) : స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైకేపీతోపాటు డీఆర్డీఏ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించింది. ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ బండి నర్సింహులు, లావేటి రాజగోపాలనాయుడుల చేతులమీదుగా ఈ యూనిట్లు మండలంలోని మహిళలకు అందించారు. మండల సమాఖ్య అధ్యక్షులు అరుణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ జయప్రకాష్ మాట్లాడుతూ మండలం లో మథర్ పోల్ట్రీ యూనిట్ ఏర్పాటు కొరకు ఆసక్తి కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లయితే వారికి స్త్రీ నిధి, బ్యాంక్ అనుసంధానం తో లోను ఇప్పి చడం జరుగుతుందని, టెక్నీకల్ సపోర్ట్ పశుసంవర్ధక శాఖ నుండీ అందిస్తామని ఈ పౌల్ట్రీ నుండే అందరికీ కోళ్ల పంపిణీ సులువుగా ఉంటుందని సూచించారు. ఏసీ చిరంజీవి మాట్లాడుతూ మండలం లో 45 మంది సంఘ సభ్యులకు ఒక్కొక్క యూనిట్ 10 కోళ్లు రూ.2500/- లకు పంపిణీ చేయడం జరుగుతుందని, వాటిని పెరటిలో పెంచుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని, ప్రభుత్వం అందించిన చేయూత, ఆసరా, ఉన్నతి, స్త్రీ నిధి పథకాలు తో సిస్టర జీవనోపాదులు మెరుగు పరచకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో...

ఎంపీడీఓ శంకర రావు, వైస్ ఎంపీపీ సునీత, వర్షిణిలు, నాయకులు వెంకటేష్, అప్పలనాయుడు, ఎపియం లు దధికుమార్, హేమలత, శేషగిరిరావు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన

**2వ వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీరెడ్డి..**



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీవీఎంసీ 2వ వార్డు రాజలింగం పేట గ్రామంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ దుర్గలమ్మా తల్లి పండుగ మహోత్సవాలు సందర్భంగా రాజలింగంపేట యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో సుమారు 14 గ్రామాల నుండి 52 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ఫైనాన్స్లో 4%ప్త్ర% ప్లేస్ లో రాయపాలెం టీమ్ గెలిపోందగా 3%తీఒ% ప్లేస్ అగ్రహారం టీమ్, 2%అం% ప్లేస్ లో గొల్లలపాలెం టీమ్, 1%ర్% ప్లేస్ లో రాజలింగం పేట యూత్ టీమ్ గెలిపోందారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి గారి తనయుడు 2వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి విచ్చేశారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించిన ప్రైస్ ట్రోపీలను శిల్లా వంశీ రెడ్డి గారి చేతులు మీదుగా మొదటి విజేతగా గెలిచిన రాజలింగంపేట టీమ్ కు ట్రోఫీతో పాటుగా 15000 రూపాయలు నగదు. 2వ విజేతగా గోల్లలపాలెం టీమ్ కు బూర దుర్గ రావు, రాజలింగం పేట గ్రామస్థులు పళ్ళ పైడయ్యా,(పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్. నరసన్నపేట) చేతులు మీదుగా ట్రోఫీ తో పాటుగా 1000 రూపాయిలు నగదు.

3వ విజేత గా గెలిచినవారికి కర్రీ బుజ్జి, బూర రామారావు చేతులు మీదుగా ట్రోఫీ తో పాటుగా 5000 బహుమతి, 4విజేతగా ఉన్నవారికి ట్రోఫీ తో పాటుగా 3000 రూపాయిలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వినర్ బూర వెంకటప్పారావు, పెసలా రమేష్, పీతల రాజారావు, పెసల సురేష్, పెసల రాజు, బూర సురేష్, పీతల వెంకటేష్, బూర శైలు, బూర కళ్యాణ్, కర్రీ లోకేష్, కర్రీ తేజ, బూర జగదీష్, బూర సాయిరాం, పీతల వెంకటేష్ తదితర యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన అర్చకుల సమావేశం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు గ్రామ సమీపంలోని శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ఘనంగా గిరిజన అర్చకుల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన అర్చకుల సంక్షేమ సంఘం ఆర్గనైజర్ లోతా శివయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ కొయ్యూరు మండల ధర్మ రక్షకులు ఈరే మల్లిబాబు, గిరిజన అర్చకుల గౌరవ అధ్యక్షులు బండారు సోమరాజు, తెలుగు దేశం మాష్టారు, హాజరై గిరిజన పూజారులకు ధూప దీప నైవేద్య సమర్పణ కొరకు దాతల సహాయం కోసం మరియు పూజారుల గౌరవ వేతనం గురించి చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన గిరిజన అర్చకులు అందరికీ మాజీ జిసిసి చైర్మన్, ఎంవివి.ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చిన్నా అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వారికి ధార్మిక సంస్థల ప్రతినిధులు మల్లి బాబు, లోతా శివయ్య, బండారు సోమరాజు, గిరిజన పూజారులు అందరూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# జగన్ స్టిక్కరింగ్ వల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదు

**ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ పి.శాంతకుమారి**



అరకులోయ (విజయభాను న్యూస్)నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అరకులోయలో గల కార్యా లయంలో విలేకరుల సమా వేశంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట. శాంతకుమారి మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ నప్పటి నుండి గిరిజనులకు గిరిజన హక్కులు చట్టాలు తుంగల్లో తొక్కుతుంది 1 బెస్ట్ అవైలబుల్ స్కూలు రద్దు చేసింది 2 ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను రద్దుచేసి గిరిజన విద్యార్థి మరణానికి శాపం అయింది 3. జి. ఓ ఎమ్మెస్ నెంబర్ 3 రద్దు అయి నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా దీని మీద వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం చాలా దుర్మార్గము(4) ఆరు నెలల క్రితం ఏకలవ్య పాఠశాలలో గిరిజనేతులకు సుమారు 1100 సిఆర్టి పోస్టులు కల్పించారు గిరిజన నిరుద్యోగులకు చాలా అన్యాయం జరిగింది(5) 1998 డీఎస్సీ వారికి గిరిజనేతరులకు సుమారుగా 400 టీచర్ పోస్టులు గిరిజన ప్రాంతంలో కేటాయించడం వలన గిరిజన నిరుద్యోగులు భారీ నష్టం జరిగింది ( 6) మార్చి నెల 23వ తేదీన అసెంబ్లీలో వైసిపి పార్టీ గిరిజనులకు నష్టం చుకూర్చే విధంగా అన్యాయం జరిగే విధంగా బోయ బెంతు గిరిజనేత్రుల కులస్తులను గిరిజన జాబితాలో చేర్చి గిరిజనులకు అన్యాయము చేస్తుంది. మా గిరిజనుల అన్యాయాలు వైసిపి ప్రజాప్రతినిధులకు కనిపించట్లేదా జగన్ స్టిక్కరింగ్ తో గిరిజన ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం. అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపోతురాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిల్లో రామకృష్ణ జంపరంగి వెంకటబాబు తేడాబారికి భీమారావు పి చిన్న స్వామి. సాగర సంతోష్ కుమార్. అభిమానులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడక ఏపీఐఐసీ నిర్వాసిత మత్స్యకారులకు

## ఇచ్చిన హామీని అమలు చేయాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పూడిమడక పెద్దూరు గ్రామానికి విచ్చేసిన ఎలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు పూడిమడకలో గల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ జిల్లా నాయకులు చోడిపల్లి అప్పారావు శు క్రవారం వినతిపత్రం అందజేశారు.

సీఎం ప్రతిపక్ష నేతగా ఎన్నికల ముందు పూడిమడక ఏపీఐఐసీ నిర్వాసిత మత్స్యకారు లకు ఇచ్చిన హామీ , 2013 భూ సేకరణ చట్టం ను ప్రకారం 5 లక్షల ప్యాకేజీ, ఇంటికొక ఉద్యోగమును అమలు చేయించాలన్నారు. చేపలవేట చేస్తూ చనిపోయిన అనేకమంది మత్స్యకార కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మత్స్యకార ప్రమాద బీమా 10 లక్షల రూపా యలు త్వరితగతిన మంజూరు చేయించాలని, సీఎం ప్రకటించిన పూడిమడక జెట్టి నిర్మాణాన్ని త్వరగా పనులు ప్రారంభించాలన్నారు.

# ఆర్‌విఎన్‌ఎల్ ఉద్యోగులకు ప్రతిభ అవార్డుల ప్రధానం




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖలో అనుబంధంగా ఉన్న నవరత్న కంపెనీ రైల్ వికాస్ నిగం లిమిటెడ్ ఉద్యోగులకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను అతిధుల చేతుల మీదుగా అంద జేశారు. డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎన్ ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ వి. రాము నాయుడు, ఎస్ & టి జనరల్ మేనేజర్ శ్రీని వాసులు, ఎలక్ట్రికల్స్ జనరల్ మేనేజర్ సుక్ దయాల్ శర్మ చేతుల మీదుగా అవార్డులు, నగదు బహుమతిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ గత ఏడాది సంబల్ పూర్ టు తిట్లాగర్, విజయనగరం టు తిట్లాగర్ 82 కిలోమీటర్ల డబ్లింగ్, త్రిపులింగ్ కమిషనింగ్ పూర్తవడం అభినంద నీయమన్నారు. ఈ రూట్ లో డబ్లింగ్ త్రిపులింగ్ లైన్లు రావడం వల్ల ప్రయాణ సమయం తగ్గింద న్నారు. దీంతోపాటు కొత్త ప్లాట్ ఫారం, న్యూ స్టేషన్ బిల్డింగ్స్, కొత్త వెయిటింగ్ హాల్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటు లోకి వచ్చాయని, దీనివల్ల ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు, ఉద్యోగులను అభినందించారు. ఇకపై ప్రతి ఏడాది బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డులను అందజేయనున్నట్లు ప్రకటించారు.



# విజయభాను సంపాదకీయం

## అన్నదాతను ఆదుకోవాలి

సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతాంగంపై అకాల వర్షాలు గోరుచుట్టుపై రోకలి పోటుగా మారాయి. ఇటీవలికాలంలో ఎన్నడూ లేని విధంగా ఈ మారు లక్షలాది ఎకరాల్లో రబీ సాగు తగ్గగా, నకిలీ, కల్తీ విత్తనాలు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, పెట్రో ధరాఘాతం, ప్రభుత్వ నిరాదరణ.. ఈ అవాంతరాలన్నీ దాటుకొని పండించిన పంటలను భారీ వానలు ముంచెత్తాయి. ఈదురుగాలులు, వడగండ్ల దాడితో లక్షలాది ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలు నీటిపాలయ్యాయి. చేతికొచ్చిన పంట కళ్ల ముందే తడిసి ముద్దవడంతో అన్నదాతల గుండె చెరువైంది. ఈ వేసవిలో కాలం కాని కాలంలో విడతలు విడతల్లో కురిసిన వర్షాలు పైర్లను ఆగమాగం చేశాయి. గడచిన రెండు మూడు రోజుల్లో పడ్డ వానలకు పొలాల్లోని పంటలు దెబ్బతినడం ఒక ఎత్తుకాగా కల్లాల్లో కోసి ఆరబెట్టిన, చివరికి మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన వరి ధాన్యం, మొక్కజొన్న, మిరప, పసుపు, పత్తి, వేరుశనగ పంటలు వానలకు నానడం మరో ఎత్తు. అక్కడక్కడ మొలకలు సైతం వచ్చాయి. ఉద్యానవన పంటలు మామిడి, అరటి, బొప్పాయి, బత్తాయి తోటలు దెబ్బ తిన్నాయి. పద్నాలుగు జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. పంట నష్టం భారీగా ఉంటుందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

విపత్తుల వలన పంటలు నష్టపోయిన రైతులకు ఎప్పటిదప్పుడే పరిహారం చెల్లిస్తామంటోంది రాష్ట్ర సర్కారు. ఆ విధంగా అరకొర పంపిణీ చేస్తోంది. కాగా మార్చిలో కురిసిన వానల నష్టం అంచనాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. ఈ లోపు ఏప్రిల్ 23 నుంచి రాష్ట్రంలో ఎక్కడోక్కడ వానలు పడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మూడు రోజుల్లో భారీ వర్షాలు పడ్డాయి. ఎట్టకేలకు మంగళవారం సమీక్షించిన ముఖ్యమంత్రి జగన్, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు తప్ప ఎలాగో స్పష్టత ఇవ్వలేదు. పొరుగు రాష్ట్ర సిఎం కెసిఆర్ చెప్పినట్లయినా ధాన్యాన్ని మామూలు ధరకు కొంటామన్న కనీస భరోసా సైతం రైతులకు జగన్ కల్పించలేదు. గతంలో విపత్తులొచ్చిన వెంటనే అధికారులు ఏయే పంటలు ఎంతెంత విస్తీర్ణంలో ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో ప్రాథమిక అంచనాలు వెల్లడించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఇ-క్రాప్‌లో నమోదు చేసిన పంటలు నష్టపోతేనే పరిహారం ఇస్తున్నందున, అంత వరకే నష్టం జరిగిందంటున్నారు. మిగతా నష్టాలను కనీసం పరిగణనలోకి తీసుకోవట్లేదు. కౌలు రైతుల పంట పొలాలు మునిగినా అవి ఇ-క్రాప్‌లో నమోదు కావట్లేదు కనుక ఆ నష్టాలను వదిలేస్తున్నారు. ఎన్యూమరేషన్‌లో పారదర్శకత పాటించకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యేంత వరకు సమాచారం గుంభనంగా ఉంచుతున్నారు. నష్టాల వివరాలు రహస్యంగా ఉంచాలని ఉన్నతాధికారులు తాఖీదులిస్తున్నారు. లబ్ధిదారుల కోత, అనర్హుల ఎంపిక, నిధుల ఆదా కోసం ప్రభుత్వం రైతులకు అన్యాయం తలపెట్టడం క్షమించరానిది.

పంట నష్ట పరిహారం నిబంధనలు రైతులను పరిహాసమాడుతున్నాయి. కోసి ఆరబెట్టిన పంటలకు పరిహారం రాదంటున్నారు. మామిడి, బత్తాయి ఇత్యాది పండ్లు నేల రాలడం వలన రైతులకు అపార నష్టం వాటిల్లినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వరట. పూర్తిగా చెట్లు పడిపోతేనే సహాయం. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎప్పుడో 2014లో నిర్ణయించిందే ఇప్పుడూ అమలు చేస్తున్నారు. 33 శాతం పంట దెబ్బతింటేనే ఇస్తారు. ఎకరా వరి, పత్తి, మిర్చి పంటలకు ప్రభుత్వం ఇచ్చేది రూ.6 వేలు. తోటలకైతే రూ.8 వేలు. ఈ మాత్రం దానికి పలు నిబంధనలు. కేంద్రం నిర్ణయించిన పరిహారం ఇంకా ఇంకా తక్కువ. అసలు కేంద్రం రాష్ట్రం పంపిన వినతులపై స్పందించట్లేదు. కేంద్ర బృందాలొచ్చినా నామ్ కే వాస్తే రిపోర్టులిచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. కేంద్రం కొత్తగా నిధులివ్వకుండా అడ్వాన్స్‌లు, పాత బకాయిల కింద జమ వేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం తన నిధులతో రైతులకు అరకొర పరిహారం అందిస్తోంది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సముచిత స్థాయిలో పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలి. త్వరితగతిన బీమా చెల్లించాలి. కఠిన నిబంధనలు తొలగించాలి. రంగుమారిన, తడిసిన ధాన్యం కొనుగోలుకు కేంద్రంతో మాట్లాడి నాణ్యతా ప్రమాణాలు సడలించేలా చర్యలు తీసుకోవాలి. రబీ ధాన్యం, ఇతర ప్రధాన పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలి.

# గోధుమలు దిగుమతి స్థాయి నుంచి ఎగుమతి స్థాయికి ఎదిగిన భారత్

### - దేశ విభజనతో ఇండియాలో ఆహారధాన్యాల కొరత తీవ్రం

### - ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి

అమరావతి (విజయభాను న్యూస్): భారత్ అమెరికా నుండి 1964-69 మధ్యకాలంలో పిఎస్-480 పేరుతో గోధుమలు సాయంగా పొందితే,ఇప్పుడు ఆ దేశానికి బియ్యం,గోధుమలు ఎగుమతి చేస్తున్నామని రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు..ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు.

దేశంలో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లకుండా చూసేందుకు భారత ప్రభుత్వం గత ఏడాది గోధుమల ఎగుమతిపై నిషేధం విధించిందని చెప్పారు. ఇంకా, బియ్యం ఎగుమతులపై షరతులతో కూడిన ఆంక్షలు అమలుచేస్తోందని గుర్తు చేశారు. 2022 సెప్టెంబరులో బియ్యం నూకల ఎగుమతి పూర్తి నిషేధంతో పాటు కేంద్ర సర్కారు ఇతర రకాల తెల్ల బియ్యంపై 20 శాతం ఎగుమతి పన్ను విధించిందని చెప్పారు. గత సంవత్సరం వరి పండించే రాష్ట్రాల్లో తగినంత వర్షపాతం లేకపోవడం, ఇతర సమస్యల కారణంగా దేశంలో బియ్యం ధరలు పెరగకుండా నిరోధించడానికి కేంద్రం ఈ చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని తొలగించే అవకాశం లేదని మొన్న ఫిబ్రవరిలో ప్రభుత్వ వర్గాలు తెలిపాయన్నారు. అలాగే 2023%--%2024 సంవత్సరంలో దేశంలో గోధుమల ఉత్పత్తి పెరుగుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ ఈ ధాన్యం, గోధుమ ఉత్పత్తుల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఈ ఏడాది మార్కెటింగ్ సీజన్ గడిచే వరకూ ఇండియా తొలగించకపోవచ్చని కూడా అమెరికా వ్యవసాయ శాఖలోని విదేశీ వ్యవసాయ సేవల విభాగం అంచనా వేసిందని చెప్పారు ప్రపంచంలో అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం అయిన ఇండియా దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటోంది. మన దేశం స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆహారధాన్యాల తీవ్ర కొరత ఎదుర్కొందని చెప్పారు. అలాంటిది ఈ 75 ఏళ్లలో గోధుమలు, వరి బియ్యం తదితర ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెంచగలగడమేగాక వరి, గోధుమలను పెద్ద మొత్తాల్లో ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థితికి నేడు చేరుకోవడం దేశం సాధించిన గొప్ప విజయామని కొనియాడారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బెంగాల్ ప్రజలకు సరఫరా చేయాల్సిన ఆహారధాన్యాలను బ్రిటిష్ సేనల కోసం నాటి ఇంగ్లండ్ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఆదేశాల ప్రకారం తరలించడంతో 1943లో బెంగాల్ లో కరువు వచ్చి లక్షలాది జనం మరణించారని గుర్తు చేశారు.

**దేశ విభజనతో ఇండియాలో ఆహారధాన్యాల కొరత తీవ్రం....**

1947 ఆగస్టులో జరిగిన దేశవిభజనతో భారతదేశంలో తిండిగింజల కొరత తీవ్రమైంది. వరి విపరీతంగా పండే తూర్పు బెంగాల్ (నేటి బంగ్లాదేశ్), గోధుమల సాగు విస్తారంగా జరుగుతూ, భారీ దిగుబడులకు పేరుగాంచిన పశ్చిమ పంజాబ్ ప్రాంతాలు పాకిస్తాన్ లో అంతర్భాగం కావడం వల్ల భారత్ లో ఆహారధాన్యాల కొరత కనీవినీ రీతిలో పెరిగిందని చెప్పారు. అంతకు ముందు 1937లో ఇండియా నుంచి బర్మాను విడదీసి బ్రిటిష్ వారు దానికి స్వాతంత్ర్యం ఇవ్వడంతో దేశంలో పప్పుధాన్యాల కొరత వచ్చిందన్నారు. ఈ సమస్య నెమ్మదిగా పరిష్కారమైంది. స్వతంత్ర భారతంలో తొలి ప్రధాని పండిత నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాలు దేశంలో ఆహారధాన్యాల సాగును అభివృద్ధిచేసే కన్నా తిండి గింజలను దిగుమతి చేసుకో వలనే తక్కువ ఖర్చుతో కూడిన పని అని భావించాయి. మొదటి పదేళ్ల కాలంలో పరిశ్రమల స్థాపనకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమని చెప్పారు. రెండో పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాముఖ్యం ఇవ్వాలని 1959లో ఢిల్లీ వచ్చిన అమెరికా వ్యవసాయ నిపుణుల బృందం నెహ్రూ సర్కారుకు సలహా ఇచ్చిందని చెప్పారు. ఆహారధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినాగాని నెహ్రూ కాలం నుంచి 1970 వరకూ ఇండియాలో తిండి గింజల దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి కొనసాగిందన్నారు. 1964 1969 మధ్యకాలంలో అంటే శాస్త్రి, ఇందిరాగాంధీ పాలనలో అమెరికా నుంచి ఇండియాకు పీఎల్ 480 అనే పథకం కింద నాసిరకం గోధుమలు ఉచితంగా, రాయితీ ధరలపై సరఫరా అయ్యేవని చెప్పారు. అయితే, తమిళనాడుకు చెందిన కేంద్రమంత్రి సి.సుబ్రమణ్యం చొరవతో రూపొందించి, ప్రవేశపెట్టిన వ్యవసాయ రంగ సంస్కరణలు- హరిత విప్లవం పేరుతో తక్కువ కాలంలోనే మంచి ఫలితాలు ఇచ్చాయని వెల్లడించారు. అధిక దిగుబడినిచ్చే గోధుమ (మెక్సికో రకం), వరి వంగడాలు విస్తారంగా రైతులకు అందుబాటులోకి రావడం దేశంలో తిండిగింజల ఉత్పత్తి బాగా పెరిగిందని చెప్పారు. దాంతో అమెరికా నుంచి ఆహారధాన్యాల సాయానికి భారత్ స్వస్తి పలికిందని గుర్తు చేశారు.

పంజాబ్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గ్రీన్ రివల్యూషన్ పద్ధతులు సత్ఫలితాలనిచ్చాయన్నారు. దీంతో, 1968 రబీ సీజన్ లో దేశంలో అంతకు ముందు అత్యధికంగా పండిన పంట కన్నా 30 శాతం ఎక్కువ ఆహారధాన్యాల దిగుబడి సాధించామని తెలిపారు. మధ్యలో అనావృష్టి పరిస్థితులు ఎదురైనా..ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో తిండి గింజలు ఎగుమతి చేసే దేశంగా ఇండియా ప్రపంచంలో పేరు సంపాదించుకుందని విజయసాయిరెడ్డి చెప్పారు.

# శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు కేంద్రస్థాయిలో సహకరించండి

### - ఎంపీ విజయసాయిరెడ్డి కి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర శిష్ట కర్ణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కంటిమహంతి అనుష పట్నాయక్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే దిశగా మరొక అడుగు ముందుకు వేసిన రాష్ట్ర శిష్ట కర్ణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కంటి మహంతి అనుష పట్నాయక్ తెలియజేశారు.రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ శుక్రవారం విశాఖ లో కలిశారు. ఈ సందర్భంగా శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా కేంద్రస్థాయిలో సహకారం అందించాలని ఆయనను కోరారు.రాష్ట్ర బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించి ,సెంట్రల్ గవర్నమెంట్ కు మరియు ఎన్సీబీసీ కు శిష్టకారణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని రికమెండ్ చేసినట్టు గౌరవ విజయసాయి రెడ్డి కి వివరించగా, వచ్చే జూలైలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా బిల్లు కు తుదిరూపం వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈలోగా శిష్ట కరణాల ప్రతినిధులు కొందరు ఢిల్లీ కి రావాలని విజయసాయి రెడ్డి తెలిపారు. ఓబీసీ అంశం ఎన్ సీబీసీ వద్ద కీలకదశ లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని ఈ నెల 3న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారిని అనూష పట్నాయక్ కోరగా సీఎం కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంలో రాష్ట్ర శిష్టకరణం సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి విజయ సాయి రెడ్డి గారిని శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయమని కోరడం జరిగింది.



# పది రోజుల్లో టీచర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభం

వెల్లడించారు. యాప్ వల్ల సమయం వృథా అవుతోందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయని.. అయితే దీని ద్వారా పని ఒత్తిడి తగ్గిస్తున్నామని బొత్స తెలిపారు. టీచర్లను బోధనపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ చేసేలా అన్ని జిల్లాల్లో బైజూస్ కంటెంట్ పెడుతున్నామని తెలిపారు. అందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల మొదలైన 3 రోజుల్లోనే విద్యా కానుక అందిస్తామన్నారు. విద్యా కానుకను ఒకే కిట్‌గా చేసి స్కూల్ పాయింట్లకు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన విద్య అందించడం కోసం ప్రభుత్వం కొత్త విధానాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ ఏడాది కేవలం 18 రోజుల్లోనే పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఎలాంటి లీకేజీ లేకుండా పారదర్శకంగా ఫలితాలు విడుదల చేయబోతున్నమన్నారు.

అక్రమ బదిలీలు చేస్తే అడ్డుకుంటాం: ఉపాధ్యాయ సంఘాలు

మంత్రి బొత్సతో సమావేశం అనంతరం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. "బదిలీలకు సంబంధించి పాత సర్వీసులనే పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి చెప్పారు. అవసరమైతే బదిలీ కోడ్ తీసుకొస్తామన్నారు. పాత జీవోను యథాతథంగా అమలు చేస్తామని తెలిపారు. 1,752 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీని చేపడతామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భర్తీ ప్రక్రియను మొదలుపెడతామని మంత్రి చెప్పారు. జీవో 117 వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. అయితే, బదిలీల ప్రక్రియలో అక్రమాలు జరిగితే అడ్డుకుంటాం" అని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తెలిపారు.

## తుఫాన్‌గా మారిన అల్పపీడనం..

గంజాం, గజపతి, రాయగడ, ఖుర్దా, జగత్సింగపూర్, పారాదీప్ జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం తీరప్రాంతాల్లో భారీ నష్టం జరిగే ప్రమాదం ఉన్నట్లు సమాచారం. మరోవైపు గంజాం జిల్లా ఛత్రపూర్‌లో కలెక్టర్ దివ్యజ్యోతి పరిడా వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వ అధికార్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సాధ్యమైనంత వరకు తుఫాన్ ప్రభావంతో ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.


గోపాల్‌పూర్‌లో.. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గోపాల్‌పూర్ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. పారాదీప్ నుంచి కళింగపట్నం మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరించగా.. సైక్లోన్ జోన్‌గా గుర్తింపు పొందిన గోపాలపూర్ సైతం ఇదే ఆందోళన కొనసాగుతోంది. దీని కారణంగా తీరంలో 5 మీటర్లకు పైగా సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. ఇప్పటికే మోటార్ బోట్లతో చేపల వేటపై నిషేధం ఉండగా.. సంప్రదాయ బోట్లు సైతం తీరానికే పరిమితమయ్యాయి. జిల్లాలోని సముద్ర తీరానికి సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు, మత్స్యకారులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే పనిలో ఉన్నారు.

**తుఫాను బాధితులను ఆదుకోవాలి**

ఇటీవల విరుచుకుపడిన పెనుగాలులతో కూడిన అకాల వర్షాలు, తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులు, ఇల్లు కోల్పోయిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని జయపురం సమితి బాధితులు కోరారు. ఈ మేరకు సామాజిక కార్యకర్త బి.హరిరావు నేతృత్వంలో పలువురు బాధితులు జయపురం సబ్ కలెక్టర్ దేవధర ప్రదాన్‌ను ఆయన కార్యాలయంలో గురువారం కలిసి, వినతిపత్రం అందించారు.

అధికారులు కేవలం టార్పాన్లు ఇచ్చి, చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఎవరికి భూమి పట్టాలు ఉన్నాయో వారికి మాత్రం కొంత ఆర్థికసాయం అందించారని, మిగతా బాధితులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై దృష్టి సారించి, బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రమేష్ జాని, సాను ఖొర, బలరాం జాని తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీ శ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# యువతకు వాలీబాల్ కిట్లు అందజేత



కొయ్యూరు(విజయభాను న్యూస్) : గిరి యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అల్లూరి యువ గిరిజన సేవ సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ అన్నారు. శుక్రవారం కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ రొబ్బసింగి, ముల్లమెట్ట గ్రామంలో గల యువతకు అల్లూరి యువ గిరిజన సేవ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో వాలీబాల్ కిట్లను డౌనూరు హాస్టల్ వార్డెన్ హరిదేవ్,సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ గోవింద్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గిరి యువత చదువుతో పాటు క్రీడల్లో మంచి పట్టు సాధించాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందన్నారు. అలాగే క్రీడల వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉండవచ్చు నన్నారు.

గిరి యువత క్రీడల్లో రాణిస్తున్నారని, క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సేవ సంఘం ప్రతినిధులు చిరంజీవి, సన్నీ, రొబ్బసింగి, ముల్లమెట్ట యువత పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి

# ఘనంగా క్షీరాభిషేకం సేవ



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : వన్ టౌన్ బురుజు పేటలో గల శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం నిర్వహించు క్షీరాభిషేక సేవ ఉదయం నిర్వహించుట జరిగినది. ఈ పూజలో 34 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నిర్వహించబడును. పూజ రుసుము రూ.500 చెల్లించిన యెడల ఈ పూజకు దంపతులను లేదా, ఇద్దరిని అనుమతించబడును అని అధికారులు తెలిపారు. శ్రీ చక్రానవవర్గార్చన లక్ష్మీ హోమము శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా, శ్రీ చక్రానవవర్ణార్చన లక్ష్మీ హోమం ఉదయం నిర్వహించారు. ఈ పూజలో 8 మంది ఉభయదాతలు పాల్గొన్నారు.ఈ పూజ, ఇతర వివరములకు 0891-2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును అని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్య నిర్వాహణాధికారి కె.శిరీష, సహాయ కార్య నిర్వహణాధికారి వి.రాంబాబు, పర్యవేక్షకులు, భక్తులు, పాల్గొన్నారు.

# స్పందనలో 73 అర్జీలు స్వీకరణ



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు.. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో 73 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ , వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. భూ వివాదాలు, తాగునీటి సమస్యలు, రహదారులు, విద్యుత్ సౌకర్యం వంటి సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. జిల్లా అధికారులు స్పందనకు హాజరు కానప్పుడు స్పందనపై అవగాహన ఉన్న దిగువ శ్రేణి అధికారులను స్పందనకు పంపించాలని సూచించారు.స్పందనలోస్వీకరించిన ఫిర్యాదుల ంఅరకు వ్యాలీ మండలం బొండాం పంచాయతీ లోని పివిటిజి గ్రామాలైన రంగిని పాడు, రేగ,కరకవలస, కొరియాగుడ, జయంతి వలస, రంపుడు వలస, బలియగూడ గ్రామాలకు రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సర్పంచ్ దురియా భాస్కర రావు వినతిపత్రం సమర్పించారు.

చింతపల్లి మండలం లబ్బంది కొత్తవీధి గ్రామంలో ప్రేమాకరరావు భార్య భారం మీనాక్షికి తన భూమిని లీజుకి ఇచ్చానని తనకు తెలియ కుండా తప్పుడు పత్రాలతో భూమిని రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని దానిని నిలుపదల చేయాలని కేదరి వెంకట స్వామి ఫిర్యాదు చేసారు. హుకుంపేట మండలం కొట్నాపల్లి గ్రామానికి చెందన సిందికోడి మోహన్ బాబు పి.యం. ఇ. జి.పి. పథకం కింద కోళ్లు, గొర్రెలు పెంచుకొనుటకు రుణం మంజూరు చేయాలనివినతిపత్రం అందజేశారు.

# నేను రావాలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



పరవాడ (విజయభాను న్యూస్) : నేడు సాయంత్రం 6 గంటలకి పరవాడ మండలం రావాడ పంచాయతీ లో ఇదేం ఖర్మమన రాష్ట్రానికి అను కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల టిడిపి అధ్యక్షులు పేర్కొన్నారు.. కావునా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి విచేయుచున్నారు అని అన్నారు. అతిథులు గా బండారు అప్పల నాయుడు ( రాష్ట్ర కార్యదర్శి ),శ్రీ పైలా జగన్నాథ రావు (మాజీ జెడ్పీటీసీసభ్యులు) , శ్రీ మాసవరపు అప్పల నాయుడు(మాజీ ఎంపీపీ) , అట్ట సన్యాసి అప్పారావు (బిసి సెల్ కార్యదర్శి) , నగిరెడ్డి చిన్నా రావు ( బిసి సెల్ నియోజక వర్గం అధ్యక్షులు), కూ%శీ%ద్రపు శ్రీ రామ్ మూర్తి (క్లస్టర్ ఇంఛార్జి), బొండా సన్ని దేముడు ( టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు) ఇందల కొండల రావు (పార్టీ ప్రధాన కార్యదర్శి) , రొంగలి గోపాల కృష్ణ (అనకాపల్లి జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు) పైలా వరలక్ష్మి (మహిళా అధ్యక్షురాలు), పైల చిన్న అక్కు నాయుడు (మండల తెలుగు యువత అధ్యక్షులు ) వస్తున్నారు అని పేర్కొన్నారు.కావున మండలం లో టిడిపి నాయుకులు, కార్య కర్తలు,మహిళలు పెద్ద ఎత్తున రావాలి అని ఈ సందర్భంగా వియ్యపు చిన్నకోరారు.

# హౌసింగ్ లక్ష్యాలు పూర్తి చేయాలి



సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషినర్

రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో జగనన్న ఇంటి పథకం లక్ష్యాలును పూర్తీచేయాలని మున్సిపల్ కమిసినర్ డీటీవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. మే నెలకు సంబంధించి పట్టణంలో 132 ఇండ్లను పూర్తీచేయాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగరాజు, హౌసింగ్ ఏఈ రాజగోపాల్, వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని 21వ వార్డ్ అధ్యక్షులు మధుపాడ రవికుమార్ ఎంపీ ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వార్డు సంబంధించిన అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో వార్డ్ కార్పొరేటర్ ఎన్నిక జరగనున్నట్లు, తప్పనిసరిగా వార్డు గెలు పొందాలని జగన్ ఆదేశించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న జడ్పిటిసి పిఎస్ రాజు



పరవాడ (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన పరవాడలో కొలువైయున్న శ్రీ శ్రీ బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండగ సందర్భంగా పరవాడ జడ్పిటిసి సభ్యులు పిఎస్ రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పరవాడ వార్డు మెంబర్ సిరపురపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సంపద వినాయకుడి ధ్వజ స్తంభ ప్రతిష్ట



గాజువాక (విజయభాను న్యూస్ ): సిద్దేశ్వరం కొండపై వెలసి ఉన్న శ్రీ సంపత్ వినాయకుని ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.

స్వామివారికి వేకువ జాము నుంచి పంచామృతాభిషేకాలు, వాస్తు పూజ ఆయుష్ హోమం నిర్వహించి ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు. ఈ ఆలయ ధ్వజస్తంభ నిర్మాణ దాతల చేతుల మీదుగా గ్రామ ప్రజలందరి సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డ్ కార్పొరేటర్ వంశీ రెడ్డి పాల్గొని ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మకత భావం కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌ను మనమందరం కాపాడుకోవాలి

\- కె ఎ పాల్



గాజువాక (విజయభాను న్యూస్) : స్టీల్ ప్లాంట్ కు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని, ప్లాంట్ ను మన మందరం కాపాడుకోవలసిన భాద్యత ఉందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె ఎ పాల్ తెలిపారు. శుక్రవారం ఆయన కుర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ వద్ద స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పరిరక్షణ పోరాట కమిటీ అద్వైర్యంలో ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విధానాలను దుయ్యపెట్టారు. ఎట్టి పరిస్థితులలో స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణను జరగనివ్వమని అన్నారు. ఇప్పటికే దీనిపై కోర్టులో కేసు వేశామని, స్టీల్ ప్లాంట్ కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజ శేఖర, కన్వీనర్ కె ఎస్ ఎన్ రావు, నీరుకొండ రామచంద్రరావు, వైటీ దాస్, యు రామస్వామి, గణపతి రెడ్డి, విళ్ళ రామోహన్ కుమార్, బొడ్డు పైడిరాజు, సిహెచ్ సన్యాసిరావు, శ్రీనివాస నాయుడు, పరంధామయ్య, డి సురేష్ బాబు, జె రామకృష్ణ, వి ప్రసాద్, గుమ్మడి నరేంద్ర, నిర్వాసితు సంఘం నాయకులు సునీత, భాస్కర్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్మికులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## హెచ్ సి జి ఆసుపత్రిలో

# 6 నెలలు ఉచిత మెమోగ్రామ్ పరీక్షలు

## క్యాన్సర్ విజేతలకు సన్మానం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రాణాంతకమైనటువంటి క్యాన్సర్ వ్యాధిని ఎదుర్కొని ఆరోగ్యంగా జీవిస్తున్న క్యాన్సర్ విజేతలకు ఆరిలోవ హెల్త్ సిటీ పినాకిల్ ఆసుపత్రి ఆవరణలోని హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్లో శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం తమ ఆసుపత్రిలో 40 ఏళ్ళు పైబడిన మహిళలకు మోమోగ్రామ్ క్యాన్సర్ పరీక్షను ఆరు నెలల పాటు ఉచితంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ నార్త్ ఎసిపి చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ వ్యాధుల కంటే క్యాన్సర్ వ్యాధి చాలా భిన్నమైనదని, దీని నుండి బయటి పడాలంటే వైద్యంతో పాటు రోగికి ఆత్మస్థైర్యం ఉండాలన్నారు. హెచ్ సి జి ఆసుపత్రి లో రోగులతో వైద్య బృందం స్నేహపూర్వకంగా మమేకమై ఆత్మస్థైర్యాన్ని అందిస్తున్నట్లు ఇక్కడ వైద్యం పొందిన క్యాన్సర్ విజేతలు పేర్కొనడం చాలా గొప్ప విషయం అన్నారు. అనకాపల్లి డి.ఎస్.పి మల్లా మహేష్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ టి ఎస్ ఎన్ మూర్తి, ఆస్పత్రి మెడికల్ ఆ%శీ%కాలజిస్ట్ డాక్టర్స్ సాంకేత్, ఆ%శీ%కాలజిస్ట్ డాక్టర్ విజయ ఆదిత్య క్యాన్సర్ విజేతలకు మెమెంటో, పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు.

# రఘు ఇంజనీరింగ్ కళాశాలకు

## నాక్‌ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపు



**భీమునిపట్నం, విజయభాను న్యూస్ :** భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన నాక్ ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించినట్లు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. గత నెలలో కళాశాలను సందర్శించిన నాక్ నిపుణుల బృందం రెండు రోజులపాటు కళాశాలలో మౌళిక వసతులు, మానవ వనరులు, ప్రయోగశాలలు వంటివి ప్రత్యక్షంగా పరిశీలించి అత్యుత్తమ ర్యాంకును అందించాయన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు కళాశాలకు చేరాయని రఘు విద్యా సంస్థల చైర్మర్ కలిదిండి రఘు తెలిపారు. శుక్రవారం ఉదయం మేఘాలయ హెరిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇప్పటికే రఘు ఇంజినీరింగ్ కళాశాల అటానమస్ గుర్తింపు,ఎన్ బీఏ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని, ప్రస్తుతం నాక్ ఏ ప్లస్ గుర్తింపుతో కళాశాల ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్నట్లు స్పష్టమయ్యాయన్నారు. నాక్ 4.0 స్కేల్ పై తమ కళాశాలకు 3.35 మార్కులను పొంది, ఏ ప్లస్ గ్రేడిని సాధించిందన్నారు.కళాశాలలో అభివృద్ధి చేసిన అడ్వాన్స్డ్ లేబరేటరీ, ఎలక్ట్రో లాంజ్, ఇన్నోవేషన్ స్టూడియో, బిఎస్ఎన్ఎస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్, అడ్వాన్స్డ మాను ఫాక్చరింగ్ ఫెసిలిటీ, అడ్వాన్స్డ కోడింగ్ ఫెసిలిటి వంటివి నాక్ నిపుణుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించి ప్రశంసించడం జరిగిందన్నారు. నాక్ నిపుణులు కరికులం, టీచింగ్-లెర్నింగ్, రీసెర్చ్-ఇన్నోవేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్-లెర్నింగ్ రిసోర్సెస్, స్టూడెంట్ సపోర్ట్ ప్రోగ్రామ్స్, గవర్నెన్స్-లీడర్షిప్, ఇనిస్టిట్యూషన్ వేల్యూస్-బెస్ట్ ప్రాక్టీసెస్ అనే ఏడు అంశాలపై క్షున్నంగా పరిశీలన జరిపి ఈ గుర్తింపును అందించిందన్నారు. కంప్యూటర్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలోని నాలుగు రీసెర్చ్ సెంటర్లు జెఎన్ టీ యూ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని అత్యున్నత ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ, నూతన విద్యా విధానంలో సూచించిన విధంగా దేశానికి విలువైన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దే దిశగా రఘు విద్యా సంస్థలు. పనిచేస్తున్నాయన్నారు. అత్యుత్తత నిపుణులైన బోధన సిబ్బంది, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌళిక వసతులు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పనచేస్తూ పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. విజయ్ కుమార్, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ పి. శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమర యోధుడు మర్రి కామయ్య 64 వర్ధంతి



అరకులోయ (విజయభాను న్యూస్) అరకులోయ పట్టణ కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న స్వతంత్ర సమరయోధుడు మర్రి. కామయ్య 64వ వర్ధంతి రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో పూలదండలు వేసి ఘనంగా అర్పించారు. గిరిజన సంఘం కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోపుట్టి బ్రిటిష్ పాలకులు గిరిజనుల పైన నిర్బంధాలను, అణచివేతను ఎదిరించి గిరిజనులను చైతన్యం చేస్తూ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అప్పటి బ్రిటిష్ పాలకులను గడగడలాడిపించిన మహానుభావుడు ఒకరు మర్రి. కామయ్యఅన్నారు. అంతేకాకుండా గిరిజనులకు స్వేచ్ఛ స్వతంత్రం కావాలని,గిరిజనులకు భూమి హక్కు, అడవిహక్కు దక్కాలని బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం లో గిరిజనుల పైన పెట్టిన వెట్టి చాకిరి నీ వ్యతిరేకించాలని గ్రామ, గ్రామాలు తిరిగి పోరాటాల వైపున తీసుకొచ్చిన ఘనతమర్రి. కామయ్యదే కిల్లో.సురేంద్ర అన్నారు. అయితేఇప్పుడున్న ప్రభుత్వాలు గిరిజన చట్టాలు, హక్కులు తుంగలో తొక్కుతున్న యంటూ 1/70 భూ బదలాయింపు చట్టం, పీసా చట్టం పకడ్బందీగా అమలు చేయకుండా గిరిజన ప్రాంతంలో అక్రమంగా ఖనిజ సంపద దోచుకోవాలని తపన గత ప్రభుత్వల నుంచి ఇప్పటివరకు కూడా ప్రయత్నం కొనసాగిస్తున్నారే తప్పగిరిజన చట్టాలు, హక్కుల అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ద్రోహం ఆయన గుర్తు చేశారు. జీవో నెంబర్ 3 గిరిజనులకు 100% ఉద్యోగ అవకాశాలు కల్పించే జివో సుప్రీంకోర్టు రద్దు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికి కూడా జీవో నెంబర్ 3 రక్షణ కోసంఅమలు చేయకుండా సుప్రీంకోర్టులో రిప్యుటేషన్ వేసి చట్టబద్ధత కల్పించలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై గిరిజన నాయకుడు విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంలో గిరిజను లకు కల్పించిన చట్టాలు, హక్కులు వ్యతిరేకంగా గ్రామసభ అనుమతి లేకుండా హైడ్రో పవర్ ప్రాజెక్టు చింతపల్లి ఎర్రవరం, అనంతగిరి మండలం ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం ఎందుకు నిదర్శనం అన్నారు.అలాగే గ్రామ సభ అనుమతి లేకుండా గిరిజన చట్టాలను అమలు చేయడమే కాక బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయడం గిరిజన హక్కులను తుంగలో తొక్కడం ఎందుకు నిదర్శనమన్నారు. పదవి వ్యామోహం కోసం, ఓటు బ్యాంకు కోసం నిజమైన గిరిజనులను ద్రోహం చేసే విధంగా తీర్మానించడం సరికాదన్నారు. ఈనెల 11న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని అల్లూరి సీతారామరాజుపాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన అటవీ పాలసీ విధానం తీసుకొచ్చిగిరిజన ప్రాంతంలో ఉన్న అటవీలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలనే ప్రతిపాదనకేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు.మర్రి. కామయ్య 64వ వర్ధంతి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన తెగలో పివీటిజీ గిరిజన తెగకు చెందిన మర్రి.కామయ్య స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని భూమి,నీరు,అటవీ గిరిజనులకు దక్కాలని బ్రిటిష్ పాలకులు చేస్తున్న అరాచకాన్ని వ్యతిరేకంగా పోరాటంలో ముందుండి నడిపించాడని పి. బాలదేవ్ గుర్తు చేస్తారు. కొయ్యూరు నుంచి అనంతగిరి వరకు గిరిజన పోరాట సంఘాలు ఏర్పాటు చేసి ఆ సంఘాల ద్వారా స్వేచ్ఛ స్వతంత్రం కావాలని ఆనాటి కాలం గిరిజన సమస్యల కోసం పోరాడాడని ఈరోజు మర్రి. కామయ్య చరిత్ర తెలియకుండా చేస్తున్నారన్నారు.పోరాడి సాధించు కున్న గిరిజన చట్టాలు, హక్కులు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వముఆ చట్టాలను అమలు చేయడం లేదన్నారు. గిరిజన చట్టాలు, హక్కులు అమలు చేసినప్పుడే మర్రి.కామయ్య ఆశయాలు నెరవేరి నట్టునని బాలదేవ్. అన్నారు గిరిజన చట్టాలు, హక్కులు అమలు కోసం గిరిజన సంఘం రాజి లేని పోరాటాలు చేస్తు దన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అరకు లోయమండల పరిధిలో భవిష్యత్తులో జరుగుతున్నాయని మహాసభలో గిరిజనులు ఎదుర్కొన్న సమస్యలు గిరిజన చట్టాలు,హక్కులుఅమలు చేయాలని భవిష్యత్తు పోరాటం చర్చ జరుగు తుందన్నారు.ఆనాటి అల్లూరి సీతారామరాజు, మర్రి. కామయ్య ఇద్దరు కలిసి బ్రిటిష్ పాలకులు గిరిజనుల పైన చేస్తున్న అరాచకానికి వ్యతిరేకంగా పోరాడారు. ఇప్పుడు ప్రజలచే ఎన్నికైన ప్రభుత్వాలు గిరిజన చట్టాలకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గిరిజన కాపీ రైతుల సంఘం జాతీయ నాయకులు సుంకర మెట్ట సర్పంచ్ జి.చిన్నబాబు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు గిరిజన సంఘం మండల కార్యదర్శి పి. రామన్న,గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కె.రామారావు, గిరిజన సంఘం సహాయ కార్యదర్శి సిహెచ్. గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ జ్యోతి మర్రికామయ్య వర్ధంతి



కొయ్యూరు (విజయభాను న్యూస్): కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ తులబడ గ్రామంలో పివిటిజి పితామహుడు, అమరజీవి, స్వతంత్ర సమరయోధుడు, ఆదిమ జాతి గిరిజనుల ఆరాధ్య దైవం విప్లవ జ్యోతి మర్రి కామయ్య వర్ధంతిని, మర్రి కామయ్య యువజన సంఘం మరియు గిరిజన సంఘం ఆధ్వర్యంలో మర్రి కామయ్య విగ్రహానికి తాంబేలు బంగారమ్మ, గిరిజన సంఘం నాయకులు తాంబేలు చిట్టిబాబు పిలుపు మేరకు కె.శంకర్, గెమ్మెలి సానా సావిత్రి, భవాని శుక్రవారం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వై.అప్పల నాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అడవి మీద హక్కుల కోసం, భూమికోసం అల్లూరి సీతారామరాజు, గాం గంటందొర, మల్లు దొర, వీరేశు మగ కిరసాని వంటి వారితో కలసి ఆయన పోరాటం చేశారని ముఠా దారి విధానం పోవాలని అందరికీ భూమి మీద హక్కు ఉండాలని, అడవి మీద హక్కు ఉండాలని పోరాడిన యోధుడు మర్రి కామయ్య అని అన్నారు. బ్రిటిష్ వారు ఆగడాలకు, ముఠాదారుల. బ్రిటిష్ వారికి సింహ స్వప్నంగా మారాడని దారి పెత్తనాలను ఎదిరించేవాడని అన్నారు. మర్రి కామయ్యని బ్రిటిష్ వారు జైల్లో బంధించి చంపివేశారన్నారు.

# రోడ్లకు అనుమతులు మంజూరు చేయాలి

## అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం పరిధిలో గల మారు మూల పంచాయతీల గ్రామాలు శంకుపర్తి, పట్కదవడ దొనిమోరి బొంగిజ గ్రామాలకు మంజూరైన రోడ్లను అనుమతులు మంజూరు చేయాలి అనంతగిరి మండలం బొర్ర ప్రాంతంలో ఫీల్డ్ పర్యటనకు వచ్చిన అటవీ శాఖ డి.ఎఫ్.ఒ వినోద్ కుమార్‌కి వినతి పత్రం ఇచ్చిన అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగ`రాజు లిఖిత పూర్వకముగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జడ్పిటిసి దీసరి గంగరాజు డి.ఎఫ్.ఒ వినోద్ కుమార్‌తో మాట్లాడుతూ మారుమూల గుమ్మకోట పంచాయతీ గుమ్మకోట నుండి శంకుపర్తి వరకు 2016-17 సంవత్సరంలో ఓం శాఖ నిధుల మంజూరు అయినవి అప్పటి నుండి ఇప్పటి వరకు 8 సంవత్సరాలు కావస్తున్న అట్టవిశాఖ అధికారులు అట్టవిశాఖ అనుమతుల పేరుతో అభివృద్ధిని అడ్డుకొంటు రోడ్డు నిర్మాణాలు జరపకుండా ఆడ్డుకుంటున్నారు. ఫారెస్టు అధికారు లకు కావాల్సిన అనుమతులు అయితే క్షణాల్లో తెచ్చుకొంటారు.గిరిజనుల గ్రామాల్లో రోడ్ల అనుమతుల మంజూరు మాత్రం ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేస్తు పబ్బం గడుపుతారు. గిరిజనుల పట్ల చిత్తశుద్ధి లేని అధికారులతోనే గిరిజన వ్యవస్థ కుంటుపడుతున్నది . ఒక్క ప్రక ప్రభుత్వం జిల్లా కలెక్టర్లు డోలీ మోతలు లేని గ్రామాలుగా ఉండాలని నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణాలు చేపట్టలని ఆదేశాలు జారీ చేసిన ఫారెస్ట్ అధికారులు ఆటంకంగా మారు తున్నారు. ఒక్క పక్క ప్రజలు కొండకోనల్లో ఆందోళనలు, నిరసనలు,ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడింది ఇప్పటికైన అట్టవిశాఖ అధికారులు రోడ్ల అనుమతులు మంజూరు చేయకపోతే జిల్లాపరిషత్, పాలక వర్గాల సమావేశాల్లో డోలీ మోతలతో సమావేశాలకు వస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య,బొర్ర సర్పంచ్ జన్ని.అప్పారావు, నరాజి. సురేష్ గిరిజనులు, రేంజ్ అధికారి, ఫారెస్టు అధికారులు ఉన్నారు.

# విశాఖ డైరీ 10 లక్షల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా కృషి చేద్దాం

- ప్రతి పాడి రైతు రోజుకు 10 లీటర్లు పాలు దిగుబడి సాధించేలా ప్రోత్సహం
- సంస్థ అభివృద్ధికి వేతన కార్యదర్శులు, సిబ్బంది సేవలు అభినందనీయం
- చోడవరంలో పాల సంస్థల అధ్యక్ష, కార్యదర్శుల ఆత్మీయ సమావేశంలో - విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్



ఆడారి తులసిరా విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశాఖ డైరీ డైరెక్టర్లు దాడి పవన్ కుమార్, శ్రీరమ్ రెడ్డి సూర్యనారాయణ




సిబ్బందికి బహుమతులను అందజేస్తున్న డైరీ డైరెక్టర్లు దాడి పవన్ కుమార్, శ్రీరమ్ రెడ్డి సూర్యనారాయణ.

చోడవరం( విజయ భాను న్యూస్) : - విశాఖ డైరీ రోజువారి పాల సేకరణ 10 లక్షల లీటర్లు సాధించాలా పాడి రైతులు, ఆయా పాల సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు కృషి చేయాలని, దానికి విశాఖ డైరీ నుండి పూర్తి సహకారం ఉంటుందని విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ అన్నారు. విశాఖ డైరీ చోడవరం జోన్ పరిధిలోగల పాల సంస్థల అధ్యక్ష, కార్యదర్శు లు, సిబ్బందితో శుక్రవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ డైరీ డైరెక్టర్ శ్రీరమ్ రెడ్డి సూర్యనారాయణ తో పాటు పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి రైతు మేలు జాతి పశువుల పోషణ, మెలుకువలు తెలుసుకొని ఒక్కొక్క పాడి రైతు రోజుకు 10 లీటర్లు పాల దిగుబడి వచ్చేలా తమ వంతు కృషి చేసి, ఆదాయ వనరుగా మలుచుకోవాలని సూచించారు. దీనికి విశాఖ డైరీ సహకారాలు అందిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థల అభివృద్ధికి, వేతన కార్యదర్శులు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని, పాడి రైతుకు, విశాఖ డైరీ కి వారిదిలా ఉంటూ,

సంస్థ దినదిన అభివృద్ధి చెందడానికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం శ్రీ రమ్ రెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయులు ఆడారి తులసి రావు అడుగుజాడల్లో నడుస్తూ విశాఖ డైరీ క్యాతిని మరింత పెంపొందించాలని అన్నారు. అంతకుముందు తులసి రావు విగ్రహానికి పువ్వుల మాలలు వేసి నివాళులర్పించారు.

అలాగే విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు వేతన కార్యదర్శులు, సిబ్బందికి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చోడవరం యూనిట్ డిప్యూటీ మేనేజర్ జి రాము, ఏరియా సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లచ్చయ్యపేట సచివాలయ పరిధిలో

# గడపగడపకు మన ప్రభుత్వం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో ఇందిరమ్మ కాలనీ, లచ్చయ్యపేట-1 సచివాలయాల పరిధిలోని చిన్న చెరువు గట్టు, ఆంజనేయపురం, మేదర వీధి, లచ్చయ్యపేట గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, మజ్జి రమణ, ఈశ్వరరావు, చల్లా జయరాం, నల్లా శ్రీనివాసరావు, రమ్య, లలితకుమారి, విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, మెప్మా టీఎంసీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మస్తు షాదీ తోఫా కింద రూ. 1.91 కోట్లు జమ చేసిన సీఎం



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు.. : వైఎస్ ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా కింద 193 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 91 లక్షల 35 వేలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తాడిపల్లి క్యాంప్ సి ఎం కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాకు జమ చేసారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి పై ఎస్ ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా ప్రత్యక్ష ప్రసారాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరకు నియోజక వర్గంలో 81 మంది లబ్ధిదారులకు, పాడేరు నియోజక వర్గంలో 48 మంది, రంప చోడవరం నియోజక వర్గంలో 64 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జిల్లాలో వెనుకబడిన వర్గాలు 16 మంది, దివ్యాంగులు ఇద్దరు, ఎస్సీలు 16 మంది, షెడ్యూల్డు తెగలు 159 మందికి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద కుటుంబాల చెల్లమ్మల వివాహాలకు వై ఎస్ ఆర్ కళ్యాణ మస్తు, వై ఎస్ ఆర్ షాదీ తోఫా ఆర్థిక అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాల వివాహాలకు రూ.1 లక్ష, కులాంతర వివాహాలకు రూ.1.20 వేలు, వెనుకబడిన వర్గాలకు రూ.50 వేలు, కులాంతర వివాహాలకు రూ. 75 వేలు, మైనార్టీలకు రూ.1 లక్ష దివ్యాంగులకు రూ.1.50వేలను ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు.

అనంతరం లబ్ధిదారులకు నమూన చెక్కును అంద జేసారు.

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె. సుభద్ర లబ్దిదారులతో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల స్పందనను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ డా. శోభ స్వాతి రాణి, డి ఆర్ డి పిడి వి. మురళి, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీ నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలీ నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదివారం సన్ స్కూలు ఆవరణలో ఉదయం 8 గంటల నుండి రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో రక్త నిధి కేంద్రాలలో సహితం రక్త నిల్వలు తక్కువుగా ఉంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం వేసవిలో రక్తదాన శిబిరం నిర్వహించి సుమారు 150 మందికి పైగా దాతలను సమీకరించి ఈ రక్తదాన శిభిరం ద్వారా రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు.

# ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు

## స్పందన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు.

## - జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మనమంతా ప్రజా సేవకులమని, ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకుండా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్పందన ,రీ సర్వే, మ్యుటేషన్లు , భూ సేకరణ , యు ఎల్ సి భూములు తదితర రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కు పత్రాల బదిలి , మ్యుటేషన కరెక్షన్ వంటి చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు ఇంత దూరం వస్తున్నారంటే మండల లెవెల్ లో తహసీల్దార్లు సరిగా పనిచేయడం లేదని అర్థమవుతోందన్నారు. స్పందన అర్జీల్లో రీ రీఓపెన్ కాకుండా పరిష్కరించి , ఈ సంఖ్య పూర్తిగా తగ్గాలని ఆయన స్పష్టం చేశారు. టూరిజం ప్రాజెక్టులకు భూమి సమస్యలు లేకుండా వేగవంతం చేయాలనీ ఆదేశించారు . ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకొని జీవో నెం. 388, 301 ద్వారా పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రస్తుతం ప్రభుత్వం కల్పించిన రిజిస్ట్రేషన్ , పట్టాలో మార్పులు , చేర్పులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు . తహసిల్దార్లు సచివాలయాల ద్వారా పట్టాలు పొందినవారు, సగం డబ్బు కట్టిన వారు, ఇంకా పూర్తిగా డబ్బు కట్టని వారిని ప్రోత్సహించి ధరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. 150 చదరపు గజాల కు పైబడి యు ఎల్ సి భూములలో ఇండ్లు నిర్మించుకున్న యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుములు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. జిల్లాలో ప్రజలకు సంబంధించి పెండింగ్ సమస్యలలో భూములకు సంబంధించినవి అధికంగా ఉన్నాయని, స్పందన ద్వారా వచ్చే ప్రతి అర్జీను తహసీల్దార్లు , సర్వేయర్లు , వార్డు సచివాలయ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన అర్జీల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే ప్రజల యొక్క సమస్యలను అత్యంత శ్రద్ధతో పరిష్కరించి జిల్లాను ముందు వరసలో ఉంచాలని అన్నారు. మోచా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎస్ శ్రీనివాస్ మూర్తి, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, భీమిలి ఆర్డివో భాస్కర్ రెడ్డి , ఎడి సర్వే విజయకుమార్ , ఎస్డీసీలు తహసీల్దార్లు , ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి

## జిల్లాలో 383 మందికి రూ.2.34 కోట్ల లబ్ధి




విశాఖపట్టణం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రూ.2,33,55,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 383 మంది జంటలకు రూ.2.34 కోట్ల మేరకు లబ్ధి జరిగిందన్నారు. 40వేల రూపాయిలు భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్న పిల్లలు కూడా గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం నగదు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. బాలికలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్ల తప్పక నిండి ఉండాలన్నారు. అర్హులై ఉండి ఇంకా ఎవరికి అయినా లబ్ధి చేకూరకపోతే, జూన్ నెలలో కాని డిసెంబరు లో కాని నమోదు చేసుకుంటే ఖచ్చితంగా అర్హులైన వారందరికి ఈ పథకం అందేలా చూస్తామన్నారు. ఈ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత సచివాలయం లో అధికారులకు తెలియజేసినట్లు అయితే వారు వెంటనే పరిష్కరిస్తారన్నారు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ పిల్లల చదువు ఇంటికి వెలుగు, ఇల్లాలి చదువు వంశానికే వెలుగు అనే మాటలు స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నారు. అన్ని సామాజిక వర్గాల పేదల సంక్షమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యను అందించడానికి, బాల్య వివాహాలను నిరోధించడానికి నిధులు సహాయపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో డిసియంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి పూర్ణిమ దేవి, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ హాస్పిటల్ సందర్శించిన ఆడారి ఆనంద్




ములగాడ (విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సింధియా వద్ద ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ను శుక్రవారం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వెటర్నరీ హాస్పిటల్ సమస్యలను ఆనంద్ కుమార్ కి వెటర్నరీ డాక్టరు సునీల్ తెలియపరిచారు. వాటిని పరిష్కరిస్తామని అలాగే షిప్యార్డ్ వారు అనుమతులు తీసుకొని పక్కనే గ్రంథాలయం ఏర్పాటుకు సొంత నిధులతో నిర్మిస్తానని ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్పొరేటర్లు బల్లా లక్ష్మణరావు,గుండపు నాగేశ్వరరావు, నాయకులు బద్రి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మర్రి కామయ్యకు ఘన నివాళులు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. ప్రముఖ ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్యకు ఘన నివాళులర్పించారు. మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ వీడియో కన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె. సుభద్ర, జిసిసి 3 అధ్యక్షురాలు డా. శోభ స్వాతి రాణి మర్రి కామయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి. గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు,కలెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించాలి : దాసరి శ్రీనివాస్



( విజయభాను న్యూస్ ) జీవీఎంసీ జోన్ 2 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలవ సమీపంలో రోజు పందులు చనిపోతూ చుట్టుపక్కల నివాసముంటున్న వారు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పార్లమెంటరీ అధికార ప్రతినిధి, 6వ వార్డు టీడీపీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. గతంలో ఈ విషయంపై అనేక పత్రికల్లో కథనాలు వచ్చిన కనీసం జీవీఎంసీ సిబ్బంది స్పందించడం లేదని, ప్రస్తుతం గత కొంత కాలంగా కురుస్తున్న వర్షాలకు అంటు వ్యాధులుకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చనిపోయిన పందులను ఎప్పటికప్పుడు తక్షణమే అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

# వధువు తల్లితండ్రులకు ఆర్ధిక చేయూత

## బాల్య వివాహాల నివారణ,పిల్లల చదువులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యం

## వై.ఎస్.ఆర్ కళ్యాణమస్తు,షాదీ తోఫాతో రూ.5.26 కోట్ల ఆర్థిక లబ్ధి

## జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్



శ్రీకాకుళం, : వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైఎస్ఆర్ షాదీ తోఫాతో వధువు తల్లితండ్రులకు ఆర్ధిక లబ్ధి చేకూరనుందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైఎస్ఆర్ షాదీ తోఫా రెండవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లాస్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్,శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, శాసనసభ్యులు రెడ్డి శాంతి, మాజీ కేంద్రమంత్రి డా. కిల్లి కృపారాణి, సుడా చైర్ పర్సన్ కోరాడ ఆశాలత గుప్తా, కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోపా క్రింద జిల్లాలో 930 మంది లబ్ధిదారులకు రూ.5.26 కోట్ల నమూనా చెక్కును వధువు తల్లితండ్రులకు ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ అందజేశారు. ఆర్థిక లబ్ధిని లబ్ధిదారుల తల్లుల ఖాతాలో జమచేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడం, పిల్లల చదువు లను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథకం ఉద్దేశ్యమన్నారు. జనవరి – మార్చి 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 12,132 మంది లబ్ధిదారులకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 87.32 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేసినట్లు చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో రూ.5.26 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పథకాల క్రింద పేద కుటుంబాలకు చెందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లల వివాహలకు ఆర్థిక చేయూత అందజేయడం జరిగిందని తెలిపారు.ఆమదాలవలస నియోజకవర్గంలో 98 మంది లబ్ధిదారుల తల్లుల ఖాతాలో రూ.55.45 లక్షలు, ఎచ్చెర్ల నియోజక వర్గంలోని 126 మంది లబ్ధిదారుల తల్లుల ఖాతాలో రూ.72.50 లక్షలు, శ్రీకాకుళం నియోజకవర్గంలోని 108 మందికి గాను రూ.63.30 లక్షలు జమ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇచ్చాపురం నియోజక వర్గంలోని 166 మందికి రూ.86.75 లక్షలు,నరసన్నపేట నియోజకవర్గంలోని 128 మందికి గాను రూ. 68.85 లక్షలు, పలాస నియోజకవర్గంలో 97 మందికి రూ.51.25 లక్షలు, పాతపట్నం నియోజక వర్గంలోని 92 మందికి రూ. 58.30 లక్షలు, టెక్కలి నియోజకవర్గంలో 122 మంది లబ్ధిదారుల తల్లుల ఖాతాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైస్సార్ తోఫా క్రింద రూ.69.35 లక్షలు వెరశి రూ.5 కోట్ల 25 లక్షల 75వేలు జమచేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# 40వ వార్డులో చలివేంద్రం ప్రారంభం



ములగాడ (విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డులో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం పశ్చిమ నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తాగునీటి చలివేంద్ర ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా వడగాల్పుల తీవ్రత నుంచి బాటసారులు, ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ మంచి నీటి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడిన నేత యేల్లేటి రామారావు

## -ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్) : ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై నిరంతరం పోరు చేసిన మహనీయుడు సీపీఐ నాయకులు యేలేటి రామారావుని స్మరించుకోవడం మనందరి బాధ్యతని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్లో శుక్రవారం యేలేటి రామారావు 18వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పల నాగి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్టాలిన్,యూనియన్ నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాన్స్ అకాడమీని ప్రారంభించిన జనసేన,టీడీపి నాయకులు.

పరవాడ:మండల కేంద్రం పరవాడ బొంకులు దిబ్బలో విశాఖ స్టైలిష్ నాగు ఆధ్వర్యంలో ఏర్పర్చిన విశాఖ స్టైలిష్ డాన్స్ అకాడమీని పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి,టీడీపి జిల్లా సాంస్కృతిక అధికార ప్రతినిధి పైల రామచందరరావు ముఖ్య అతిధులుగా పాల్గొనిబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్యాన్స్ అకాడమీ ఏర్పాటుకు కారకులైన డ్యాన్స్ మాస్టర్ నాగు కు అభినందనలు తెలుపుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఈ డ్యాన్స్ అకాడమీ ఉపయోగపడుతుందన్నారు.టాలెంట్ ఉండి డ్యాన్స్ లో రాణించాలని అనుకున్న వాళ్లకు ఇదోక చక్కటి వేదిక అని,ఇప్పుడు సినిమాల్లో కొరియోగ్రాఫర్ల గా రాణిస్తున్న మాస్టర్లు అందరూ ఒకప్పుడు ఇలాంటి డ్యాన్స్ అకాడమీల ద్వారానే వారి ప్రతిభను చాటారని తెలిపారు.సాధించాలనే కృషి,పట్టుదల,తపన ఉండాలే గాని ఏ రంగంలోనైనా రాణించవచ్చని,డ్యాన్స్ అకాడమీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నటరాజ విగ్రహానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, డ్యాన్సర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.



# సచివాలయ వ్యవస్థ ద్వారా అదృశ్యమైన అవినీతి

ఆముదాలవలస : వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.శుక్రవారం మండలంలో శ్రీనివాసాచార్యులుపేట గ్రామంలో సుమారు 40 లక్షల నిధులతో గ్రామ సచివాలయం సుమారు 21.80 లక్షల నిధులతో రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమానులేసి నివాళులు అర్పించారు.

# శాస్త్రోక్తంగా సింహాద్రి నాధుని రెండవ విడత చందన సమర్పణ

## పౌర్ణమి సందర్భంగా పోటెత్తిన భక్తజనం



సింహాచలం, (విజయభాను న్యూస్) : సింహగిరి శిఖరాన వేంచేసియున్న సింహాద్రి నాధుని రెండవ విడత చందన సమర్పణ వైధికులు శాస్త్రోక్తంగా స్వామి వారి ఆలయంలో శుక్రవారం నాడు జరిపారు. ముందుగా స్వామి వారికి వేదపండితుల వేదమంత్రాల నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ సుప్రభాత సేవ తో మేల్కొలిపి విశ్వక్షేణ ఆరాధనం పుణ్యాహవచనం అనంతరం శ్రీ స్వామివారికి రెండవ విడత చందన సమర్పణ ఉత్సవం నిర్వహించారు. తదుపరి ఆరాధనం ఈ ఆరాధనంలో భాగముగా చందన సమర్పణ ఈ చందన సమర్పణ జరుగుతున్నంత సేపు వేద పండితుల చే వేద పారాయణం ఉపనిషద్ పారాయణం, వేదపారాయణం దివ్య ప్రభంద సేవ, చతుర్విద పారాయణం, వివిధ పురాణముల పారాయణం,తదుపరి శ్రీ స్వామివారికి అలంకరణ జరిగినది. ధూప దీప సేవా కార్యక్రమం బాలభోగ నివేదనం, తీర్ధ గోష్టి, తర్వాత మంగళా శాసనముల తర్వాత ఉత్సవమూర్తులను, అళ్వార్లను ఆస్థాన మండపంలోనికి వెంచేసారు.

తదుపరి ఈ విశేష కార్యక్రమము సందర్భముగా ఆర్జిత సేవలు అన్నీ రద్దు చేశారు. వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని మత్స్య కార భక్తులు భారీ ఎత్తున సింహాచలం చేరుకొని పరిసర ప్రాంతాల్లో వంటలు చేసుకొని భక్తులు సాము గరిడిలతో,సంకీర్తనలతో స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సింహాచలం పరిసర ప్రాంతాలు భక్తులు నిండిపోవడంతో భారీ ఎత్తున రద్దీ ఏర్పడింది.



# తెలంగాణలో తగ్గిన మద్యం ధరలు..

హైదరాబాద్: మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో మద్యం ధరలు తగ్గించినట్లు సర్కారు వెల్లడించింది. మద్యంపై ప్రభుత్వం విధించే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడంతో బీర్ మినహా లిక్కర్‌కు చెందిన అన్ని బ్రాండ్లపై ధరలు తగ్గాయి. ఫుల్ బాటిల్‌పై రూ. 40, హాఫ్ బాటిల్‌పై రూ. 20, క్వార్టర్ బాటిల్‌పై రూ. 10 చొప్పున ధరలు తగ్గాయి. కొన్ని రకాల బ్రాండ్స్ ఫుల్ బాటిల్స్‌పై రూ. 60 వరకు తగ్గించినట్లు ఆబ్కారీ అధికారులు వెల్లడించారు.

తగ్గిన ధరలు ఇవాళ్టి నుంచే అమలులోకి వచ్చాయని తెలిపారు. అధిక ధరల కారణంగా బయటి రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి లిక్కర్ అక్రమంగా వస్తున్నట్లు అధికారులు తేల్చారు.

## స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన

# పూర్తిచేయండి

**- జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖ నగరంలో జివిఎంసి చేపట్టిన స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులలో భాగంగా, పోర్టు గెస్ట్ హౌస్ సమీపాన అభివృద్ధి పరచిన రోడ్లను, ఫుట్ పాత్ లను పరిశీలించారు. అనంతరం దత్ ఐల్యాండ్ జంక్షన్ నుండి సిరిపురం పార్కు హొటల్ జంక్షన్ వరకు రోడ్డు పనులను, పరిసరాలను పరిశీలించి త్వరితగతిన మిగిలిన పనులను పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్స్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ను కమిషనర్ ఆదేశించారు.

అనంతరం 20వ వార్డు నందు చిన్న వాల్తేరు స్మార్ట్ సిటీ స్కూల్ సమీప వీదులలో పర్యటిస్తూ రోడ్లపై వ్యర్ధాలను గమనించి, నిత్యం వ్యర్ధాలను సేకరించే క్లాప్ వాహనాల ద్వారా పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటి నుండి వ్యర్ధాలను సేకరిస్తున్నదీ, లేనిదీ అక్కడ నివాసితులను అడిగి తెలుసుకున్నారు. ఆ పరిసరాలలో నిత్యం రోడ్లు పరిశుభ్ర పరచాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో వ్యర్ధాలు పారవేయకుండా అక్కడ నివాసితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ను కమీషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వినయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ ఇంజనీరింగ్ (సెల్ఫ్‌సపోర్ట్) ఫలితాలు విడుదల



ఆంధ్రవిశ్వవిద్యాలయం, (విజయభాను న్యూస్) : ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్(సెల్ఫ్‌సపోర్ట్) కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఏయూఈఈటి 2023 ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విడుదల చేశారు. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసారు. పరీక్షకు 3952 మంది దరఖాస్తు చేయగా 3542 మంది పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 3న విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప నగరాలలో ఏర్పాటు చేసిన 9 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించారు. ఫలితాలను ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. మెత్తం 5 విభాగాలలో 510 సీట్లను భర్తీ చేస్తారు.

త్వరలో ప్రవేశాల తేదీలను ప్రకటిస్తారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, సహాయ సంచాలకులు సి.వి నాయుడు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకర్లు వీరే..... ప్రవేశ పరీక్షలో విద్యార్థుల సాధించిన ర్యాంక్ ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కొద్దిరోజుల్లో విడుదల చేస్తారు. ప్రవేశ పరీక్షలో కడలి తేజశ్వి (విశాఖ) మెదటి ర్యాంక్‌ను, రెడ్డి జ్యోతి భాస్కర్ (శ్రీకాకుళం) రెండవ ర్యాక్, దువ్వి నక్షత్ర మానస (గుంటూరు) మూడవ ర్యాంక్, జి.కిషోర్ (విశాఖ) నాల్గవ ర్యాంక్, జి.ఎస్ చంద్రశేఖర్ (పశ్చిమగోదావరి) ఐదవ ర్యాంక్‌లను సాధించారు.

# కరోనాపై 'ప్రజారోగ్య అత్యవసర స్థితి' ఎత్తివేత

జెనీవా: ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ (COVID- 19) విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మహమ్మారిపై 'ప్రపంచ ప్రజారోగ్య అత్యవసర స్థితి ఎత్తేసింది. మూడేళ్ల క్రితం కొవిడ్ కేసులు ప్రబలడం మొదలైన తరుణంలో.. 2020 జనవరి 30న డబ్ల్యూహెచ్‌వో కమిటీ దీన్ని గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. 'కొవిడ్ వైరస్ ఇప్పుడు గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ కానప్పటికీ.. ఇంకా వ్యాప్తిలోనే ఉందని గుర్తించాలి. ఈ వైరస్‌తో ఆరోగ్య ముప్పు తొలగిందని అర్థం కాదు' అని డబ్ల్యూహెచ్‌వో స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రాబల్యం తగ్గుముఖం పట్టిన విషయం తెలిసిందే.

డబ్ల్యూహెచ్‌వో వివరాల ప్రకారం.. కరోనా కారణంగా మరణాల రేటు 2021 జనవరిలో అత్యధికంగా వారానికి లక్షకుపైగా ఉండగా గత నెల 24 నాటికి 3,500కి తగ్గింది. ముమ్మందు దీన్ని అత్యవసర స్థితిగా కొనసాగించాలా? లేదా అనే విషయంపై ఏడాదిగా పలుమార్లు సమీక్ష జరిపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ.. తాజాగా ఈ మేరకు ప్రకటన చేసింది. ఈ వైరస్ బారినపడి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 70 లక్షల మంది మృతి చెందినట్లు తెలిపింది. వాస్తవానికి ఈ సంఖ్య రెండు కోట్ల వరకు ఉంటుందని పేర్కొంది.

# బిజెపితోనే దేశాభివృద్ధి

**- కేంద్ర పథకాలకు రాష్ట్రస్టిక్కర్లు - బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురంధేశ్వరి - తమ పోరాటం వల్లే ఎమ్మెల్సీ అనంత బాబుపై చర్యలు**




కాకినాడ, (విజయభాను న్యూస్) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే దేశం అభివృద్ధి చెందుతుందని తద్వారా అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగం ద్వారా అమలు అవుతాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ముగింపు సభ కాకినాడ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన దగ్గుబాటి పురంధేశ్వరి ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానం, బీజేపీ అమలు చేస్తోందన్నారు. మహనీయుల ఆలోచనలు అమలు చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారాన్ని సేవా మార్గంగా భావిస్తుందని, ప్రధాని మోదీ తాను ప్రధాని అనిచెప్పుకోకుండా సేవకుడిని అని చెప్పిన సామాన్యుడని మోదీని కొనియాడారు. దళితుల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా ఇచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుకు దక్కుతుందన్నారు. అంబేద్కర్ నివసించిన ప్రాంతాలు అభివృద్ధి చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు. అంబేద్కర్కు నిజమైన గుర్తింపు, గౌరవం ఇచ్చిన పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. కేంద్రం అందించే 23పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. ఎస్సీ,ఎస్టీలు ఓటు బ్యాంకుగా కాకుండా రాజ్యాధికారం కొరకు ఎదగాలని సూచించారు. ఆదర్శ గ్రామ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. 2014 తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పౌరునికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వం తప్పనిసరి అని పేర్కొన్నారు. మనను దోచుకునే వారిని కాకుండా, మన అభివృద్ధి కోరుకునే వారినే ఎన్నుకోవాలని కోరారు. అప్పుడే నిజమైన లబ్ది చేకూరుతుందన్నారు. అనంతరం పురందేశ్వరి ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పురందేశ్వరి తో పలువురు కార్యకర్తలు ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసి దేవానంద్ మాట్లాడుతూ ఏప్రియల్ 15నుండి మే 5వ తేదీ వరకు అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్రంలో 758మండలాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్ అంశంలో బీజేపీ ఎస్సి మోర్చా ఉద్యమించాకే అరెస్ట్ చేశారన్నారు. దళితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఎస్సి మోర్చా నిరంతరం పోరాడుతోందన్నారు. తాము అనుసరిస్తున్న విధానాలు నచ్చడం వల్ల దళితులను బీజేపీకి దగ్గర చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధికి బీజేపీ కృషి చేస్తోందని, ప్రధాని నరేంద్ర మోడీ దాదాపు 59వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆనిధులు పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, బిజెపి మేధావుల ఫోరం కన్వీనర్ ముత్తా నవీన్, అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య, కర్రి చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, పైడా కృష్ణమోహన్, గట్టి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజి వేమ, పైడా కృష్ణమోహన్, కవి కొండల భీమ శేఖర్, కొక్కిలిగడ్డ గంగాధర్, మత్స్య శివప్రసాద్, చిట్నీడి శ్రీనివాస్, పెండెం బాబ్జి, పెండెం శ్రీదేవి, ఏడిద కృష్ణ, చెక్క రమేష్, అనపర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ 93 బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ భవన్ చేరుకున్నారు. అంబేద్కర్ భవన్లో సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటాలకి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంనకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# సమస్యల తక్షణ పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

**- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె రాజు**



మురళీనగర్ (విజయభాను న్యూస్) : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డు బర్మా క్యాంప్ కాలనీ సచివాలయం 1086282 తెనాటినగర్ మురళీనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, 49వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు తో కలిసి ఎల్.బీ నగర్, కామాక్షి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఆయా పథకాలునేరుగా లబ్ధిదారులకు అందేవిదంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులు నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్- 5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డైరెక్టర్లు యన్.రవి కుమార్, ఐ.రవికుమార్, రాయుడు శ్రీను,49వ వార్డ్ నాయకులు సరస్వతమ, పి.చైతన్య, అప్పల నాయుడు,శంకర్,యువజన విభాగం ఇంచార్జ్ ఎం.సునీల్, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, కె. చిన్న,కరి రామారెడ్డి, కొరిబిల్లి విజయ్,గురువోజీ జక్కంపూడి సత్యనారాయణ, మల్లిక్, మరియు అధికారులు సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పోలి-సెట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లాలో హాజరు కానున్న 12,519 విద్యార్థులు

## జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి



విశాఖపట్నం : పాలీసెట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఈ నెల 10 వ తేదీన జరగనున్న పోలి-సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జాతీయ సమాచార కేంద్రం హాల్ లో శుక్రవారం సంబంధిత అధికారులుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విశాఖలోని 28 కేంద్రాల్లో 11569 మంది, భీమిలిలో 6 పరీక్షా కేంద్రాల్లో 950 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షా హాల్స్ లోనికి 10 గంటల నుండే అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతి యుతంగా నిర్వహించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లను విద్యా శాఖ నుండి పంపేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులకు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాలు నో మొబైల్ జోన్ గా పరిగణించడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదన్నారు. పరీక్షా రాయటానికి వచ్చే విద్యార్థులు కేవలం బ్లూ లేదా బ్లాక్ పెన్, హెచ్ బి పెన్సిల్, ఎరైజర్, హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలి అన్నారు . ఓయమఆర్ షీట్ లో బబ్లింగ్ కేవలం హెచ్ బి పెన్సిల్ తో మాత్రమే చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పోలి-సెట్ కోర్డినేటర్ కె.డి.వి నరసింహరావు, భీమిలి కాలేజీ అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, జివియంసి, వైద్య , విద్య , ఏపిఈపిడిసియల్, ఆర్టిసి, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com